24/8/55
తెలంగాణా జాతీయ దినపత్రిక

Regd N. H.45 Estd 1925.
GOLKONDA PATRIKA: HYDERABAD

సంపుటి: 8 సంచిక: 197
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: బుధవారం
24—8—1955

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ;

100791

పాక్ కాన్స్టిట్యూయంట్ అసెంబ్లీ: ఒకే యూనిట్ బిల్లు

కరాచీ, ఆగస్టు 23

పాక్ నూతనరాజ్యాంగ రచనకు నియమితమైన పాక్ కాన్స్టిట్యూయంట్ అసెంబ్లీలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సర్దార్ అమీర్ ఖాన్ ఒకే యూనిట్ బిల్లును ప్రతిపాదించారు. ఈ బిల్లు ఆమోదింపబడిన తర్వాత రాజ్యాంగ నిర్మాణం ప్రారంభమౌతుందని ప్రధాని చౌధరి మహ్మదలీ ప్రకటిస్తూ ఆశాభావం వ్యక్తపరిచింది. ప్రభుత్వంలోగల ముస్లిం లీగ్, యూనైటెడ్ ఫ్రంట్ లు యీ బిల్లు ఆమోదానికై విశేషమార్గదర్శనం కొరకు పెట్టుకున్నాయి. బిల్లు ప్రాతిపాదికమైనదనీ న్యాయమంత్రి సుహ్రావర్దీ న్యాయకర్తవ్యం వహించారు.

ప్రధానకూడలి కాగల నల్గొండజిల్లా అభివృద్ధి, భవిష్యత్తు

గోవాకు మరో జట్టు ప్రయాణం

నేడే, హైదరాబాద్ నుండి

హైదరాబాద్, ఆగస్టు 24

గోవా సత్యాగ్రహానికై హైదరాబాద్ నుండి మరోజట్టు నేడు బయలుదేరుతున్నది.

ఈ జట్టులో సాంఘిక సేవకుడు శ్రీ సీహెచ్-బి విఠలదాస్ నాయకత్వాన 18 మంది హిందూ మహాసభ కార్యకర్తలున్నారు- వీరు గతరాత్రి హైదరాబాద్ చేరారు- ఈ ఉదయం 7గంటలకు గాలిగూడా రామమందిరంలో యీ జట్టుకు వీడ్కోలిస్తూ రాష్ట్ర హిందూమహాసభాధ్యక్షుడు శ్రీ వసంతరావు అధ్యక్షతన సభ జరిగిన తర్వాత వీరు కాలినడకన నాంపల్లి స్టేషన్ చేరుతారు-

సుల్బర్గా (కెనాన్ సీడ్స్ సర్టిఫికేషన్ అసోసియేషన్ వారు రాష్ట్రపతి డా॥ ప్రసాద్‌కు ఒక తంతినిస్తూ అహింసా పద్ధతిని గోవా సమస్య పరిష్కరించాలని ఇందులో విజయమందాలని ప్రార్థిస్తున్నామని తెలిపారు-

గోవాలో సత్యాగ్రహం చేసిన హైదరాబాద్ జట్టులోని ముగ్గురు నేడు గతరాత్రి బొంబాయి రైలులో వస్తున్నారు- (ఎ ఎన్ ఎస్)

తెలంగాణ జిల్లాలతో హైదరాష్ట్రనిర్మాణం

ఫజులలీ కమీషన్ నివేదిక సూచించబడనున్నదట

హైదరాబాదు, ఆగస్టు 23

ఫజులీ కమిషన్ సిఫారసులను గురించి తెలుస్తున్న అంశాలపై న్యూఢిల్లీలోగల హైదరాబాదు, బొంబాయి రాష్ట్రాల ఎం. పి లు చాలా ఆతురత చెందుతున్నట్లు ఎ ఎన్ ఎస్. ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు-

సెప్టెంబర్ మొదటి వారములో ఫజులీ కమిషన్ నివేదిక ప్రభుత్వానికి చేరుతుంది, అది అతిలాఘవతో వ్యవహరించబడుతుంది-

ప్రస్తుతంఉన్న ఎ, బి రాష్ట్రాలను తొలగించి ఒకే 'ఎ' తరగతి రాష్ట్రాలు ఏర్పరచాలని ఫజలీకమిషన్ సూచించినట్లు తెలుస్తున్నది. పెద్ద రాష్ట్రాలయినా సరే, ద్విభాషారాష్ట్రాలయినా సరే ఏర్పాటుచేయవచ్చునని కమిషన్ అభిప్రాయం వెల్లడించనున్నదట.

ఇక హైదరాబాదు రాష్ట్రం విషయంలో వస్తున్నతీర్పు తెలంగాణ ప్రాంతమంతా ఉంటేనిజాం రాజప్రముఖుగా హైదరాబాదు రాష్ట్రమేఉంటుందని అనగా మహారాష్ట్రీకన్నడ ప్రాంతాలతోలగి మిగిలిన తెలంగాణ ప్రాంతాన్ని హైదరాబాదు రాష్ట్రంఅంటూన్న, అని ఫజులీకమిషన్ నివేదికాంశాలపై ఢిల్లీ వర్గాలలో తలబోస్తున్నారు. రాజప్రముఖ్ నిజాంవిషయంలో ప్రభుత్వ విధానంఉండి, పైదోలగేదిలేదన్న విధాన నెహ్రూ అభిప్రాయ పడుతున్నట్లు కూడా తెలుస్తున్నది.

(ఎ. ఎన్. ఎస్)

సత్యాగ్రహ దళం రాక

కాచిగూడాలో ఘనస్వాగతం

హైదరాబాద్, ఆగస్టు 23

ద్రోణాచలం ప్యాసింజరు రైలులో యీ రాత్రి కాచిగూడాచేరిన హైద్రాబాద్ సత్యాగ్రహులజట్టుకు చినుకులు రాలుతున్న చలిగాలిలోకూడా మూడువేలమంది ప్రజలు హాజరై 'గోవా భారత్ ఏక్ హై' నినాదాల మధ్య ఘన స్వాగతమిచ్చారు

రైలు రెండున్నర గంటలాలస్యంగా వచ్చింది. రైలు స్టేషన్‌లోనికి రాగానే 'సాలాజార్ ముర్దాబాద్' నినాదాలు మిన్నంటాయి. అఖిలపక్ష గోవా విమోచన సమితి నాయకులు తిరిగివచ్చిన సత్యాగ్రహులను ఉద్వేగంగా హత్తుకొని గంజాకు తీసుకొని వెళ్ళి అక్కడ ఒక బహిరంగ సభ జరిపారు.

నేడు 20మంది సత్యాగ్రహులతో విమోచన సమితి కన్వీనర్ శ్రీ గోవిందసింగ్ కూడా వచ్చారు.

మధ్యభారత్‌లోని ప్రఖ్యాత దోపిడీదొంగ మాన్‌సింగ్ ప్రభుత్వం అనుమతించేట్లయితే తాను తన సహచరులు గోవాలో సత్యాగ్రహం చేయ సిద్ధంగా ఉన్నట్లు పూనాలోని గోవా విమోచనసమితికి తంతివంపాడు పరారీలోఉన్న తన అనుచరుడు ఆదేశం ఇచ్చినట్లు తెలియరాలేదని శ్రీగోవిందసింగ్ నేడు తెలిపారు.

శ్రీ వెంకటేశం నాయకత్వాన 104మంది సత్యాగ్రహులు గోవా ప్రవేశించినప్పుడు పరిహద్దువరకు వారితోపాటు శ్రీ గోవిందసింగ్ వెళ్ళారు. ఆయన గోవన్లు కూడా సత్యాగ్రహాన్ని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.

(ఎ- ఎన్-ఎస్-)

ముస్సిపాల్టీ సన్నాహపత్రానికి సమాధానమి

ముఖ్యమంత్రి వివరణ

మూసి, నాగార్జునసాగర్ ప్రాజెక్టుప్రాంతాల్లో రామకృష్ణా రావుగారి పర్యటన

హైదరాబాద్, ఆగస్టు 23

నల్గొండ జిల్లాలోని మూసి, నాగార్జునసాగర్ ప్రాజెక్టుప్రాంతాలలో ముఖ్యమంత్రి డా॥ బూర్గుల రామకృష్ణరావుగారు పర్యటించి వచ్చారు. ఆయన సూర్యాపేటలో విద్యార్థుల వసతి గృహానికి, త్రిపురవరంవద్ద విశ్రాంతిగృహానికి ప్రారంభోత్సవాలు జరిపారు. హైద్రాబాద్ వైపు నాగార్జునసాగర్ డాంవద్దయీ సందర్భంలో ముఖ్యమంత్రి వనమహోత్సవం జరిపారు కూడా.

మూడేళ్ళ తర్వాత ముఖ్యమంత్రి నల్గొండజిల్లా పర్యటనకువెళ్ళి ఆయిదు రోజుల పర్యటనఅనంతరం గతరాత్రి తిరిగివచ్చారు. నల్గొండలో ఆయనకు కలెక్టర్ శ్రీజాన్ అహ్వానించారు. నల్గొండ మున్సిపాలిటీ ముఖ్యమంత్రికి సన్మాన పత్రం సమర్పించింది.

ముఖ్యమంత్రి ఈ పర్యటనలో 1 కోటి 18 లక్షల ఖర్చుతో 1953 నాటికి నిర్మించబడి 38 వేల ఎకరాలకు సాగునీరియగల మూసిప్రాజెక్టును సందర్శించారు.

సూర్యాపేటలో

సూర్యాపేటలో ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు 20 వేల ఖర్చుతో స్థానిక దాత శ్రీవెంకటి బుచ్చయ్యగారు కట్టించిన విద్యార్థుల వసతిగృహానికి ప్రారంభోత్సవం జరిపారు ఆయన శ్రీ బుచ్చయ్యగారిని అభినందిస్తూ దేశస్వర ప్రగతికి దాతృత్వశీలురు ముందడుగువేయాలని విజ్ఞప్తిచేశారు. సూర్యాపేట హైకూలులో స్టీల్‌కొరకు ప్రస్తావించి ముఖ్యమంత్రి రాష్ట్రమంటూ విద్యార్థినుల ఉత్సాహం పొంగినందున స్టీల్‌కొరకు విన్నపంకున్నదనీ ప్రభుత్వం కూడా ఎంతలోటు బడ్జెట్ కానీగాక విద్యాసౌకర్యాలకు ఖర్చును ఇవ్వాలి చేసేందని గ్రహించాలనీ అన్నారు.

నల్గొండలో

నల్గొండ మున్సిపాలిటీ సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు నల్గొండ జిల్లా అధిక శ్రామికుల్గల కూడలి స్థలంకాలేకపోతున్న అంశాన్ని సూచించారు.

ఆయన తన ప్రసంగంలో ఇలా తెలిపారు:

"మున్సిపాలిటీలు వీధిదీపాలకోసం కూడా ప్రభుత్వంమీద ఆధారపడరాదు. పన్నులు విధించే అధికారం వాటికి ఉంది తనమేరకు ఆదాయాన్ని అభివృద్ధిపరచుకొని ప్రజలకు సౌకర్యాలను కల్పించడానికి మున్సిపాలిటీలు కృషి చేయాలి.

ఇదివరకు ఎంతో వెనుకబడి ఉన్న జిల్లాలకోసం నల్గొండ జిల్లా కొత్తగా ఏర్పడిన జిల్లాలలో రాష్ట్రంలోనే ప్రగతి కాంక్షించే జిల్లాగాకల అవకాశాలున్నాయి. నాగార్జున సాగర్ వల్ల ఒక్క యీజిల్లాలోనే 7 న్నర లక్షల ఎకరాలు సాగవుతాయి. ఈ ప్రాజెక్టు ముఖ్యంగా నల్గొండ ప్రజలకోసమేనని వస్తుంది. ఇప్పుడు ఆలోచనలోఉన్న రైల్వేస్కీములు అమలుజరిగితే నల్గొండ జిల్లా రవాణా కూడ లిమిటాయవుతుంది. నల్గొండనుండి మూసెర్లపాడు, భద్రాచలానికి రైలుమార్గం వేయాలన్న తలంపుకలదు. ఇది మూడు నాలుగేళ్ళలో అమలులో పెట్టబడవచ్చు. ఇక గ్రామాల్లో విద్యుచ్ఛక్తికోసం రాష్ట్రాలతో సంప్రదించి కేంద్రం సహాయం తీసుకువస్తే అన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి అందేటట్లు చేయగలనని ఆశిస్తున్నాను.

1952లో యు-ఎన్ జనరల్ అసెంబ్లీ గ్రామీణ ప్రభుత్వం మొరాకో ప్రజలకు ప్రాథమిక స్వేచ్ఛనీయగలదని విశ్వసిస్తూ తీర్మానించింది.

కాండంగ్ సమావేశంలో మొరాకో, టునీషియా సమస్యలు చర్చకు వచ్చాయి గాని గోవా సమస్య రాలేదనుకూడా నేడు లోకసభలో ప్రధాని తెలిపారు.

కరాచీలో ప్రదర్శనలు

ఉత్తరాఖండాలో గ్రామీణ ప్రభుత్వం నడుపుకున్న అమానుష హత్యాకాండకు నిరసనగా యీ నేల కరాచీలోని గ్రామీణ రాయబార కార్యాలయముందు విద్యార్థులు చేయుచుండి నమూనాలు ప్రదర్శనలు జరిపారు కాలేజీలన్నీ మూసివేయబడ్డాయి విద్యార్థి (పత్రికా ప్రతినిధి గ్రామీణ చార్జి డి అఫేర్స్ వారిని మొరాకో అల్జీరియాల పట్ల తమ అభిప్రాయాన్ని గ్రామీణ ప్రభుత్వానికి తెలపవలసిందిగా కోరారు.

విప్లవ పరిస్థితి

నిన్న రాత్రి అరా కానబ్లాంకా మధ్య 80 మైళ్ళ దూరాన జాతీయ దళాలనుపట్టి పరవ్వడానికి గ్రామీణులు పనిచేశాయి. కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించబడింది. కాన్‌స్టాంటైన్‌లో స్వేచ్ఛల్లో కుదుర్చుకొన్న కట్టుబాట్లలో విప్లవకారులు అమలుపరచడానికి ప్రయత్నించి గ్రామీణ దళాలు ఆదివారం రాత్రి 100 మందిని చంపాయి. కనీ వారంరోజులకే ఫ్రెంచివారి ప్రధానకేంద్రాలుగా అనుమానించబడిన 9 గ్రామాలను (కాన్‌స్టాంటైన్ ప్రాంతం). గ్రామీణ దళాలు ఆదివారం పిల్లలు ఖాళీచేసిన తర్వాత పూర్తిగా దగ్ధమయాయి. కలిలియన రాష్ట్రం (అల్జీర్స్) మేయర్ మార్సెల్ గ్రాపోలీన గత రాత్రి ఎవ్వరో విప్లవకారులు కాల్చి చంపారు.

ఖోరిబ్గా (మొరాకో)లోగల ప్రదేశంలోకెల్లా పెద్ద ఫాస్ఫేటు ఫ్యాక్టరీని నిన్న విప్లవకారులు పూర్తిగా ధ్వంసం చేశారు ఈ ఫ్యాక్టరీ విలువ 3 మిలియన్ డాలర్లు. ఇందుండి రోజుకు 15 వేల టన్నుల ఫాస్ఫేటు ఉత్పత్తి అయ్యేది, ఇందు 90%20 మొరాకన్ వర్కర్లు పనిచేస్తున్నారు.

(యు-పి ౫)

గూడ్సు రైలు ప్రమాదాలు

గుంతకల్లు, గుంటూరు

సికింద్రాబాద్, ఆగస్టు

గుంతకల్లు - ప్రకాశంజిల్లా స్టేషన్ మధ్య ఒక గూడ్సు రైలులోని 16 వాగన్లు పట్టాలు తొలగినందున రైళ్ళ రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ఇందువల్ల గత రాత్రి నేరుగా పూనా సికింద్రాబాదు బండిగాలేదు మరో రైలుకు ప్రయాణీకులను చేర్చుతున్నారు రైలు యీలో రాత్రి చేరగలదని అన్నారు

ఈ ప్రమాదంవల్ల గూడ్సు చాలా ఎక్కువ నష్టమే కలిగినట్లు అంచనా వేయబడుతున్నది.

గుంటూరువద్ద కూడా

విజయవాడ - గుంటూరు మధ్యలో పెదకూరపాడు, తుళ్ళూరు స్టేషన్లమధ్య ఒక గూడ్సుబండిలోని 9 వాగన్లు నిన్న తలక్రిందులయ్యాయి. మరో మూడు వాగన్లుపట్టాలతప్పాయి దీనివల్ల యీ లైనులోకూడా రైళ్ళ రాకపోకలకు నేడంతా ఆటంకం కల్పించింది.

మగతనం పొందిన మగువ

అంబాలా, ఆగస్టు 23

అంబాలా నగరంలో 21 సంవత్సరాల యువతి గత సంవత్సరమున్నరనుండి క్రమంగా మార్పుచెంది మగతనం పొందింది. ఆమె అంబాలాలో ఒక స్కూలులో పనిచేస్తున్నది.

ఆమె మగవాడుగా మనలదుగో లేదు. అందువల్ల తరిగి ఆ 'యువకుని' మీసాలు యువతిగా మార్చేందుకు అంబాలా సివిల్ సర్జన్, జిల్లా డాక్టరుకలిసి ఆపరేషన్లు జరుపుతున్నారు. (యు.పి ౫)

రాజధానికి రాష్ట్రపతి చేరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 23

వారంరోజుల ఆంధ్ర పర్యటన అనంతరం రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ యీ ఉదయం రాజధాని నగరం చేరారు. అయన దారిలో ఒకస్థలో పర్యటిస్తున్న ఆచార్య వినోబా భావేతోకూడా కలిశారు.

విద్యార్థిశిర యువజన సంక్షేమ కమిటీ

హైదరాబాదు, ఆగస్టు 23

విద్యార్థిశిర యువజన సంక్షేమ రాష్ట్రకమిటీ నిన్న స్పీకర్ చేంబర్‌లో శ్రీ ఎన్- వైద్య అధ్యక్షతన సమావేశమయినది-

ఉపసంఘ నిపారసు సమర్పించిన ఒక కేంద్రాన్ని ఏర్పరచుటకు ఈసమావేశములో తాత్కాలికముగా "బడ్జెటు ఆమోదింపబడినది- సంస్థ నిబంధనావళి కూడా ఇందు ధృవీకరింపబడినది.

తామేముందుకు వచ్చి భూమిఇస్తున్న ప్రజలు

మైసూరు రాష్ట్రంలో 'భూ' విద్యాదానోద్యమాల ప్రగతి స్థితి

బెంగళూరు, ఆగస్టు 23

ముంత్రులు ప్రజలవద్దకుపోయి భూదాన మిమ్మని అభ్యర్థించే పరిస్థితి పోయి ప్రజలే మంత్రులవద్దకువచ్చి 'ఇదుగో మేమిచ్చే భూమిరాశాన్ని స్వీకరించండి' అనేస్థితి మైసూరురాష్ట్రములో ఏర్పడినదని అధికారోట్లప్రజలే ముందుకువచ్చి భూదానోద్యమాన్ని విజయవంతంచేస్తున్నారని యీవేళ మైసూరు ముఖ్యమంత్రి శ్రీకెంగల హనుమంతయ్య తెలిపారు

బళ్ళారి జిల్లాలోని ఒక సహిత్రకన యావదాస్తిని దానంచేసిందట

ఆమె నగం ఒక విద్యాసంస్థకు, మిగిలినది స్థానిక దేవాలయానికి వంచిశదని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో భూదాన విద్యాదానోద్యమాల ప్రగతిని సమీక్షిస్తూ శ్రీ హనుమంతయ్య యీ ఉద్యమ పర్యటనకు కామీమీ అనుకూలం (తాను, 6 గురు మంత్రులు) తీసుకొని ప్రకటించారు ఈఉద్యమానికి '0 రోజులు పర్యటించాము. రోజుకు రు. 25 లు ఖర్చులభిత్తుంది. అయినా ఈ 250 రూపాయలు మాయిష్టంవచ్చిన పాఠశాలకు బదులుగా ఇస్తున్నాం అని ఆయన తెలిపారు.

రోజూలు బంగారు గడువు జాతీయంచేయడానికే మైసూరు ప్రభుత్వం పూనుకుంటున్నదనీ ఇదంతా దేశం మొత్తంకి ఆదేశమేమీ కాలేకపోవచ్చు జాతీయీకరణం రాష్ట్ర ప్రభుత్వానికి యీ విషయం చదువుతున్న కేంద్రం అవసరమైతే సహాయపడతానందని కూడా నేడు మైసూరు ముఖ్యమంత్రి తెలిపారు.

మొరాకో సమస్యచర్చ: భద్రతాసమితికి అభ్యర్థన

ఆసియా-ఆఫ్రికా రాజ్యాలనుండి

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వంగల ఆసియా ఆఫ్రికా రాజ్యాలు, భారత దేశమూకలిసి మొరాకో సమస్యను చర్చించడంకొరకు భద్రతా సమితికి అభ్యర్థన పంపినట్లు నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి సాదతలీ ఖాన్ తెలిపారు.

మొరాకో స్వాతంత్ర్య పోరాటంలో గ్రామీణులు తీవ్రదమనకాండకు గురై దాదాపు 800 మంది మరణించిన దందువల్ల యీ సమస్య ఒక ప్రధాన సమస్యగా పరిణమించింది. గత మూడు నాలుగు రోజుల్లోనే అల్జీరియాలో విప్లవం చెలరేగింది. ప్రధాని నెహ్రూ యీ విషయం ప్రస్తావించి నేడు లోకసభలో గత మూడు రోజుల్లో జరిగిన లక్షణాలు ఆఫ్రికా ఆసియా రాజ్యాలు ఏమి చర్యతీసుకోదలిచాయో తనకు తెలియరాలేదన్నారు.

1952లో యు-ఎన్ జనరల్ అసెంబ్లీ గ్రామీణ ప్రభుత్వం మొరాకో ప్రజలకు ప్రాథమిక స్వేచ్ఛనీయగలదని విశ్వసిస్తూ తీర్మానించింది.

కాండంగ్ సమావేశంలో మొరాకో, టునీషియా సమస్యలు చర్చకు వచ్చాయి గాని గోవా సమస్య రాలేదనుకూడా నేడు లోకసభలో ప్రధాని తెలిపారు.

కరాచీలో ప్రదర్శనలు

ఉత్తరాఖండాలో గ్రామీణ ప్రభుత్వం నడుపుకున్న అమానుష హత్యాకాండకు నిరసనగా యీ నేల కరాచీలోని గ్రామీణ రాయబార కార్యాలయముందు విద్యార్థులు చేయుచుండి నమూనాలు ప్రదర్శనలు జరిపారు కాలేజీలన్నీ మూసివేయబడ్డాయి విద్యార్థి (పత్రికా ప్రతినిధి గ్రామీణ చార్జి డి అఫేర్స్ వారిని మొరాకో అల్జీరియాల పట్ల తమ అభిప్రాయాన్ని గ్రామీణ ప్రభుత్వానికి తెలపవలసిందిగా కోరారు.

విప్లవ పరిస్థితి

నిన్న రాత్రి అరా కానబ్లాంకా మధ్య 80 మైళ్ళ దూరాన జాతీయ దళాలనుపట్టి పరవ్వడానికి గ్రామీణులు పనిచేశాయి. కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించబడింది. కాన్‌స్టాంటైన్‌లో స్వేచ్ఛల్లో కుదుర్చుకొన్న కట్టుబాట్లలో విప్లవకారులు అమలుపరచడానికి ప్రయ

నైజాం వేతనాలనుగూర్చి రైల్వే-విద్యార్థి తగాదా

ఉన్నత స్థాయి చర్చల్లో పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం పూనిక

హైదరాబాదు, ఆగస్టు 23

నల్గొండ రైల్వేలో ప్రయాణము చేసే విద్యార్థులకు, రైల్వేవారికి ఉద్యోగరహిత ఏర్పడే వివాదాలను పరిష్కరించేందుకు ఈవేళ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హోంమంత్రివిరించారు అధ్యక్షతన ఉన్నతస్థాయి చర్చలు జరిగాయి. ఈ చర్చల్లోవిశ్వవిద్యాలయం, విద్యార్థుల తరఫున వైస్ చాన్సలర్ శ్రీ మూరిభగవంతం, డీన్ ఆఫ్ ఆర్ట్సు ప్రొ॥ జాన్ స్వామి; జస్ట్రార్ ఐ. టోపాలు ప్రభుత్వం తరఫున చీఫ్ సెక్రెటరీ పి. వి. ఆర్. రావు, పోలీసుశాఖ తరఫున ఐ. జి. పి శివనాథమార్ లాల్, 'రైల్వే జి. ఐ జి (సి. ఐ. డి.) నరసింహాచారి పోలీసుకమీషనర్ రంగస్వామిఅయ్యంగార్, రైల్వేపోలీసు కమిషనర్ అలీ అక్బర్, రైల్వేశాఖతరఫున డివిజనల్ సూపరింటెండెంటు రఫీహైదరీ, డి సి ఎస్. శ్రీ నటరాజన్, వర్క్స్ మేనేజర్ శ్రీ మూర్తి పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయానికి వచ్చే విద్యార్థులకు సరైన వేళలకు రైళ్ళు నడుపవలసిందిగా అర్జునకాలేజి స్టాపువద్ద విద్యార్థులకోసం ఎట్టిపెడ్‌గాని లేనందున సాధారణంగా యీవివాదాలు సంభవిస్తున్నట్లు వైస్‌చాన్సలర్ తెలిపారు రెండేళ్ళకిరం కాగా రైల్వేశాఖ ప్రవేశపెట్టిన లేఖ అతీగతీ లేదనీ విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు రైల్వేలమంత్రికి ఈవిషయం తెలుపగా దర్యాప్తుకుంటామన్నారనీ కూడా ఆయనఅన్నారు- రఫీహైదరీ అర్జునకాలేజి స్టాపువద్ద షెల్టర్ కోసం రైల్వే 23 వేలు కేటాయించిందనీ పని 1956లోనే ప్రారంభమవుతుందనీ అన్నారు. ఈ ఆలస్యం విద్యార్థులకు సంతృప్తికరం కాదని వైస్‌చాన్సలర్ తెలిపారు. దానిపై శ్రీమిందూ కలిపించుకొని రాష్ట్ర ప్రభుత్వము కేంద్రంతో రైల్వే అధికారులతో సంప్రదించి ప్రాధాన్యతనివ్వాలని చేయించే టట్లు చూడాలని కోరారు. విద్యార్థులు అనుకూలంగా నివేదికల్లో రైళ్ళుపడితే కానుంటుందో తనకు ప్రత్యేకం తెలుపవలసిందిగా రఫీహైదరీ రిజిస్ట్రార్‌ను కోరారు.

(ఎ . ఎ

కట్టిన కొత్త ఇళ్లే కురుస్తున్నవట!

కర్నూలులో భవన నిర్మాణ స్థితిగతులు

కర్నూలు, ఆగస్టు 23

రు. 20 లక్షల ఖర్చు అంచనాతో నిర్మింపబడిన ఆంధ్ర అసెంబ్లీ భవనాల ప్రారంభోత్సవము ప్రారంభమయ్యాయి. సెప్టెంబరులో పెండ్లుపిలుపబడుతాయి. భవననిర్మాణం అక్టోబరులో ప్రారంభమౌతుంది.

ఆంధ్ర అసెంబ్లీ పాత భవనంలోనే సెప్టెంబరు 19న సమావేశాలు ప్రారంభించి కంటాయితి, ఉద్యోగుల ముస్సిపాలిటీల చట్టాలకు సవరించడంపైన, కొత్త పన్నులపైన చర్చలు జరుగవలసి ఉంటుంది

నగరశాఖ శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రకాశంనగర్ కాలనీని సందర్శించారు. ఇక్కడ 10 లక్షల ఖర్చుతో నిర్మించబడిన చీఫ్ సెక్రటేరియట్ భవనాలు అప్పుడే వానవస్తే కురుస్తున్నాయి! ప్రభుత్వోద్యోగులకు గాను కట్టిన కొత్త ఇళ్ళుకూడా ఈ పరిస్థితిలోనే ఉన్నాయి. మంత్రుల ఇళ్ళు కూడా ఇందుకేమాత్రం తీసిపోవడం లేదట!

ఆంధ్ర డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 28వ తేదిన ప్లానింగ్ కమిషన్‌తో చర్చలనిమిత్తం నిపింద్రాబాద్‌మీదుగా న్యూఢిల్లీ వెళ్ళుతున్నారు- (ఎ ఎన్-ఎస్)

హరిజనుల ఇబ్బందుల నివేదన

నిజామాబాద్, ఆగస్టు 23

వి రామారావు ఎం. ఎల్. ఎ. కామారెడ్డి నిజామాబాద్ తాలూకాలలోని వివిధ గ్రామాల పర్యటించి అక్కడి సాంఘిక సంక్షేమ అధికారులకు హరిజనుల ఇబ్బందులు తెలిపారు. ఈ ప్రాంతాలలో ప్రాగేపేరు విద్యాసౌకర్యాల కొరకు హరిజనుల అధికంగా ఉన్నది- [యు పి-బి-]

కాంగ్రెస్‌లో చేరిక

పి. ఎస్. పి. నుండి పదిమంది రాజీనామా

హైదరాబాదు, ఆగస్టు 23

కరీంనగర్ జిల్లా సుల్తానాబాదు తాలూకా పోనారంపట్టికి చెందిన పదిమంది ప్రముఖ జిల్లా సోషలిస్టులు పి- ఎస్- పి- కి రాజీనామా యిచ్చి కాంగ్రెస్‌లో చేరినట్లు ఇక్కడికి వార్తలు అందినవి. ఈసభ్యులు జి నారాయణరెడ్డి బి ఎ.ఎల్. ఎల్. బి- రాజమల్లారెడ్డి, నరసింహారెడ్డి, రాజేశ్వరరావు, చిన్నభగవాన్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, ఊశిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, కొండల్ రావు.

శ్రీయుతులు కాలాజీ ధోండారామ్‌జీరావ్, ధోండారామ్‌జీ మందాలే మరికలుగురు పి-ఎస్-పి- కి రాజీనామాయిచ్చి కాంగ్రెస్‌లో చేరారు. వీరంతా కాన్సత్‌నగర్‌కు చెందినవారు. (ఎ ఎన్-ఎస్)

వరంగల్ డి.సి.సి. సమావేశం

అధ్యక్షుడు హయగ్రీవాచారి గారి ప్రకటన

వరంగల్, ఆగస్టు 23

వరంగల్ డి-సి సి యీనెల 12న సమావేశమై శ్రీయుతులు దండ్రమాలీశ్వరరావు, హయగ్రీవాచారి మున్నగువారిపై పి-సి సి తీసుకున్న క్రమశిక్షణ చర్యను ఆమోదిస్తూ తీర్మానించినట్లు సభనుండి తాను వాకౌట్ జరిపినట్లు ప్రచురితమైన వార్త అసత్యమని నేడు డి-సి సి అధ్యక్షుడు శ్రీ జి. హయగ్రీవాచారిగారొక ప్రకటన చేశారు.

12వ తేదీనాటి సమావేశంలో అతెంటా ప్రకారం అన్నిఅంశాలు చర్చించబడ్డాయనీ కొందరు సభ్యులు పి సి సి చర్యపై చర్చకోరగా అవి అజెండాలో లేనందున అధ్యక్షుడుగా తాను ఆ అంశాన్ని రూలింగ్ దేశానికి పైగా పి సి సి అధ్యక్షుడు యీ విషయంలో విచారణ జరుపుకుండగా డి-సి సి ఆ విషయాన్ని చర్చించడం సబబుకాదని తాను సభ్యులకు తెలిపానని శ్రీ హయగ్రీవాచారిగారు తమ ప్రకటనలో అన్నారు. తర్వాత సభ పూర్తిగాజరిగి కార్యదర్శి వందన సమర్పణతో ముగిసిందని ఆయన తెలిపారు.

(ఎ-ఎన్-ఎస్)

ఎన్.వెంకటరమయ్య హైకోర్టు జడ్జి

జడ్జిగా నియమించబడినందున వారిస్థానే సిటీ సివిల్‌కోర్టు చీఫ్‌జడ్జిగా హైద్రాబాద్ సికింద్రాబాదు జిల్లా మరియు సెషన్సుజడ్జి బల్వంతరావు గాధే చార్జి తీసుకొన్నారు

విద్యాదానోద్యమాలకు భూదాన

హైదరాబాదు, ఆగస్టు 23

విద్యాదానోద్యమాల ప్రగతిని సమీక్షిస్తూ శ్రీ హనుమంతయ్య యీ ఉద్యమ పర్యటనకు కామీమీ అనుకూలం (తాను, 6 గురు మంత్రులు) తీసుకొని ప్రకటించారు ఈఉద్యమానికి '0 రోజులు పర్యటించాము. రోజుకు రు. 25 లు ఖర్చులభిత్తుంది. అయినా ఈ 250 రూపాయలు మాయిష్టంవచ్చిన పాఠశాలకు బదులుగా ఇస్తున్నాం అని ఆయన తెలిపారు.

రోజూలు బంగారు గడువు జాతీయంచేయడానికే మైసూరు ప్రభుత్వం పూనుకుంటున్నదనీ ఇదంతా దేశం మొత్తంకి ఆదేశమేమీ కాలేకపోవచ్చు జాతీయీకరణం రాష్ట్ర ప్రభుత్వానికి యీ విషయం చదువుతున్న కేంద్రం అవసరమైతే సహాయపడతానందని కూడా నేడు మైసూరు ముఖ్యమంత్రి తెలిపారు.

మగువ

మగువ

మగువ

చేనేత బట్ట అమ్మకం

వివిధరాష్ట్రాలకు కేంద్రప్రభుత్వ ప్రోగ్రాం టులు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

చేనేత బట్ట అమ్మకంపై ముందరా ఇచ్చేందుకుగాను 1955 వ సంవత్సరంలో ఆగస్టు 10 వ తేదీవరకు దేశములోని వివిధరాష్ట్రాలకు మొత్తము 59 లక్షల రూపాయలు మంజూరు చేయబడినవి ఈ దానురాష్ట్రాలకి 24 లక్షలు ఆంధ్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు పదేసి లక్షలు, బీహారుకు 8 లక్షలు, జమ్ము కాశ్మీరుకు 3 లక్షలు, ఈశాన్యాన్ కొచ్చిన్‌కు 2 లక్షలు, గాంధీటుగా ఇవ్వబడింది అస్సామ్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, బొంబాయి మధ్యభారత్, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ఒక్కొక్కదానికి లక్ష రూపాయలకు మించకుండా గ్రాంటులు యివ్వబడినాయి.

లోకసభలో శ్రీ శివమూర్తిస్వామి అడిగినప్రశ్నకు లిఖిత పూర్వకంగా బదులు చెబుతూ కేంద్రవాణిజ్య శాఖామంత్రి టి.టి కృష్ణమాచారి నమూనారం తెలియజేశారు.

1955 మే నెలాఖరువరకు 5 [illegible] చేనేత

వయోజన విద్యా ర్థులకు పుస్తకాలు

జ్ఞానపదసాహిత్యసంఘం కృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 22

దేశములో వయోజన విద్యార్థు లుపయోగించే పుస్తకాల రచనను ప్రోత్సహించే ఉద్దేశముతో సమాజ సంక్షేమ శాఖ నిర్వహణ సంస్థ [illegible] మంత్రిత్వశాఖ [illegible] కం ప్రారంభిం [illegible] స్వహణకై జ్ఞాన [illegible] కొన్ని కదానికి [illegible] పుస్తకాలు రచించిన [illegible] హుమతులివ్వడం, [illegible] తుండిన పుస్తకాల ప్రతు [illegible] దానికి వెయ్యినిచొప్పున [illegible] చేయడం ద్వారా వయోజన [illegible] లకు పనికివచ్చే పుస్తకాలను [illegible] సంస్థకర్తలనూ వాటి ప్రచు [illegible] లనూ ప్రోత్సహించడానికి సంఘం నిర్ణయించింది.

ఆ పథకారము వివిధ ప్రాంతీయ భాషలలోని పుస్తకాలను, వ్రాత ప్రతులనూ ప్రభుత్వ పరిశీలనకుపంపి తం పంపమని కోరడం జరిగింది. వాటిని స్వీకరించడానికి నిర్ణయించిన ఆఖరు తేదీ అంటే 1954 ఏప్రిల్ 30 నాటికి [illegible] మైథిలీ, మరాఠీ, బెంగాలీ, [illegible] ం, తెలుగు, ఉర్దూ, మళయాళం [illegible] తీ, పంజాబీ, అస్సామీస్, కన్న డం, ఒరియా భాషలలో మొత్తము 1221 పుస్తకాలు యీ సంఘానికి చేరాయి.

ఉత్తమ పుస్తకాలను నిర్ణయించే నిమిత్తం, వివిధప్రాంతీయ భాషలకు చెందిన ఆవసంఘాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించిన మీదట నియమించడం జరిగింది- వారినిర్ణయాల ప్రకారం వివిధ భాషలలో మొత్తము 35 పుస్తకాలను ఉత్తమమయిన వాటి గా నిర్ణయించారు. వాటిలో హిందీవి 9, మైథిలీవి 1, మరాఠీవి 4, బెంగాలీ 3, తమిళం 3, తెలుగు 3, అస్సామీస్ 3, గుజరాతీ 2, మళయాళం 2, పంజాబి 1, ఉర్దూ 1, కన్నడ 2, ఒరియా 1, పున్నాయి. 1954 అక్టోబర్ 2వ తేదీన జరుపుకున్న జాతీయ పుస్తకాల పేర్లు ప్రకటించడ్డాయి. ఈబహుమతి విలువ 500 రూపాయలు. పై 35 పుస్తకాలలో అత్యుత్తమ మయిన మరో 5 పుస్తకాలకు 5వందల రూపాయల విలువగల బహుమానం కూడా ప్రకటించబడినది. వాటిలో తెలుగు పుస్తకము కూడా ఒకటుంది.

ఈ పిదాట కూడా విద్యామంత్రిత్వశాఖ పుస్తకాలపోటీని ప్రకటించనది, పుస్తకాలు స్వీకరించడానికి ఆఖరుతేదీగా నిర్ణయించబడిన 1955 మే 31వతేదీకి యీ సంఘానికి 910 పుస్తకాలుచేరాయి. వివిధప్రాంతీయభాషలలోని సమీక్షక సంఘాలు ఆ పుస్తకాలను ఇంచుమించు పరిశీలిస్తున్నాయి- 1955 అక్టోబర్ 2వతేదీన జరుపుకోబోయే జాతీయ పుస్తకాల పేర్లు ప్రకటితమవుతాయి.

కుటుంబ నియంత్రణ శిక్షణ కేంద్రం

న్యూఢిల్లీలో స్థాపన

కొత్తఢిల్లీ, ఆగస్టు 23

కుటుంబ నియంత్రణలో శాస్త్రజ్ఞులకూ, సామాజిక కార్యకర్తలకూ, ఆరోగ్యశాఖలకూ శిక్షణ నిచ్చేందుకుగాను న్యూఢిల్లీలో కుటుంబ నియంత్రణ శిక్షణ కేంద్రాన్నొకదానిని వెలకొల్పి నిర్ణయించబడింది. ఇందుకై రెండులక్షల రూపాయిలు కేటాయించబడింది-

ఢిల్లీలోని కుటుంబనియంత్రణ క్లినిక్కులలో పని చేస్తున్న డాక్టర్లకూ, ఆరోగ్య శాఖలకూ న్యూఢిల్లీలోని లేడీ హార్డింజ్ వైద్యకళాశాలలో 1955 ఏప్రిల్ 2 లగాయతు మే 7 వరకూ స్వల్పకాలిక శిక్షణ తరగతులు నిర్వహించబడ్డాయి-

నష్ట పరిహారానికి దరఖాస్తులు

కొత్తఢిల్లీ, ఆగస్టు 23

రైల్వే శాఖమంచి నష్టపరిహారాన్ని కోరుతూ, మొత్తం 395598 దరఖాస్తులు 1954-55వ సంవత్సరకాలంలో ప్రభుత్వానికి చేరాయి వీటిలో కొత్త దరఖాస్తుల సంఖ్య 369707. పాతవి 25891 అని శ్రీ అలగేశన్ రాజ్యసభలో ఒక ప్రశ్నకు జవాబుచెప్పారు [illegible] సంవత్సరంలో 4093378 దరఖాస్తులు [illegible] యమై [illegible] జరిగి [illegible]

[illegible] న్నన సం॥ అధిక భాద్రపద శు॥ 8 రా. 1 31 విళా తె 5 40 ఉ. వ 9 41 మొ, 11-25 వరకు.

భయం నాస్తి

యుద్ధంలో అణుశక్తిని ఉపయోగించే ఆయుధాలు పనికిరావని రాజాజీవాదం. రైఫిళ్ళు, బ్రెన్ గన్లు, పిస్తోళ్ళు, లారీలు కూడా పనికి రావని నా మతం. చిన్న తగాదాలే పెద్ద యుద్ధాలకు మూలం. అణు ఆయుధాలంటే నాకు భయంలేదు. సర్వనాశనం నుండి విముక్తికై అహింసామార్గం శరణ్యమని అవిబోధిస్తున్నవి.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 ఆగస్టు 24 బుధవారము

నేపాల్

భారతదేశముతో అతి సన్నిహితమైన స్నేహ సంబంధాలుగల దేశం నేపాల్. ఈ దేశంలో యింకా సంపూర్ణ ప్రజాస్వామ్య మేర్పడలేదు. రాజకీయముగా పరిశీలిస్తే నేపాల్ ఆంతరంగిక పరిస్థితి అంత ఆశాజనకంగాకన్పించదు. అచట పరిస్థితి ప్రశాంతముగా నుండుట భారతీయులందరు కాంక్షించేవిషయం. గత మహారాజు కాలంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టుటకు జరిగిన ప్రయత్నాలు అచటి రాజకీయ నాయకులలో ఐకమత్యంలేనికారణాన సంపూర్ణముగా ఫలించలేదు. ప్రజలకు తనపైనున్న భక్తి విశ్వాసాలను పురస్కరించుకొని మహారాజుగారు నేపాల్ దేశాన్ని రాణాల దుష్ప్రభావంనుండి కాపాడుటకు ప్రయత్నించియుండెను కాని వారు అస్వస్థతగానున్నకాలంలో నేపాల్ రాజకీయాలు విషమించిపోయినవి.

నేపాల్‌లో రాజరికాన్ని అంతరింపజేయవలసిందని కోరువారి సంఖ్య చాలతక్కువ. నేపాల్ ప్రజలకు ఇంగ్లాండు మరియు జపాన్ ప్రజలవలె తమ మహారాజుపై అత్యంత ప్రేమయున్నది. అయినా గత ఆరు మాసాలలో మహారాజుగారు నేరుగా పరిపాలన సాగిస్తున్నకారణాన తిరిగి రాణాల ప్రభావం పెరుగుచుండుట వలన ప్రజలు కలవర పడుచున్నట్లు తెలియవస్తున్నది. అంతేగాక అనుభవములేని మహేంద్ర మహారాజు తన తండ్రివలె పరిపాలన సాగించజాలక పోవుట సహజం. అందుచే రాజరికవ్యతిరేకాభిప్రాయాలు దేశములో బలపడకముందే సంపూర్ణ ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నెలకొల్పుట అవసరం.

నేపాల్ మహారాజు గారు లోగా ప్రకటించినట్లు 1957 అక్టోబరు మాసంలో రాజ్యాంగ పరిషత్తు యొన్నికలు జరుగనున్నవి. అయితే యీ పదునాల్గు నెలలు గడచుట చాల కష్టము. ఇంతకాలం ప్రజాప్రతినిధులులేనట్టి ప్రభుత్వం అధికారములోనుండుట తగదు. మహారాజుగారు త్వరలోనే ఒక పార్టీ లేక యెక్కువ పార్టీల ప్రతినిధులతోగూడిన ప్రభుత్వాన్ని స్థాపించవలెనని నేపాలీ కాంగ్రెస్ కార్యవర్గం వారు యీ మధ్య కోరియున్నారు. ఏ ఒక్క పార్టీకి సంపూర్ణ అధికారాన్ని అప్పగించిన యెడల రానున్న యెన్నికలలో దాని ప్రభావం వడును గాన సర్వపక్ష ప్రభుత్వమే ఏర్పడాలని చెప్పేవారున్నారు రాజకీయ పార్టీలు సరియైనవిధంగా యేర్పడని నేపాల్‌లో ప్రస్తుతం సర్వపక్ష ప్రతినిధులతో గూడిన ప్రభుత్వమే యేర్పడుటమేలు. పరిస్థితి విషమించకముందే తగుచర్య గైకొని యెన్నికలకుపూర్వమే ప్రజాస్వామ్య వాతావరణ మేర్పరచుట అవసరం.

స్వర్గీయ మహారాజుగారు ఆపదకాలములో ఇండియాకు వచ్చి కర్తవ్యాన్ని నిర్ణయించుకొని యుండిరి. అదేవిధంగా ప్రస్తుత మహారాజుగారుకూడ పండిత నెహ్రూ సలహా బడయవచ్చును. పరిసర దేశములో సంపూర్ణప్రజాస్వామ్య స్థాపనయందు వారి సహకారం తప్పకుండా లభించగలదు.

ఆచార్యభావే జన్మదినోత్సవవారం

6 వేల ఎకరాల సేకరించుటకు నిర్ణయం

హయిద్రాబాద్, ఆగస్టు 23

కరీంనగరజిల్లా భూదానయజ్ఞ సమితి కన్వీనర్ శ్రీ నరసింహారావు ఒకప్రకటనలో భూదానశిష్యుడుగల ఆచార్య వినోబాభావే జన్మదినోత్సవాల రాష్ట్రమంతటా సెప్టెంబర్ 4 నుండి 11 వరకు జరుపవలసినదిగా కాంగ్రెసువాదులు,సోషలిస్టులు, సంఘ కార్యకర్తల కోరుతున్నారు.

కరీంనగరంజిల్లాలో ఈ జన్మదినోత్సవ వారాన్ని జరుపుటకు తగువిధాన్లు చేయబడినవి. హయిద్రాబాదు రాష్ట్రములో ఈ వారమంతు ఆరువేల ఎకరాల సేకరించుటకు నిర్ణయించబడినది. శ్రీ వినోబాజీ తెలంగాణాప్రాంతానికి రాకముందే తమని పూర్తిచేయబడగలదు. అందుకు సర్వులు తమ సహకారాన్ని ఇవ్వవలసి ఉన్నది.

[ఎ.ఎన్.ఎస్.]

దేవాలయాలకు హరిజన ట్రస్టీలు

మద్రాస్‌లో 60 మంది నియామకం

మద్రాసు, ఆగస్టు 23

మద్రాసు రాష్ట్రపు వివిధ దేవాలయాలకు 60 మంది హరిజనులు ట్రస్టీలుగా నియమించబడినారు.

నిన్న అసెంబ్లీలో ఈ విషయాన్ని రాష్ట్ర ధర్మాదాయశాఖామంత్రి వి కరమేశ్వరన్ వెల్లడిచేశారు.

వివిధ రాష్ట్రాలమధ్య సామరస్యం కరవ్రతాల పరిష్కరణకు నిర్ణయం

కొత్తఢిల్లీ, ఆగస్టు 23

"ప్రాంతీయ భావాన్ని రూపుమాపి, వివిధరాష్ట్రాలమధ్య సామరస్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో తగిన కరవ్రతాలు ప్రచురించడానికి ప్రభుత్వం తలపెట్టింది"అని రాజ్యసభలో శ్రీ ఎం. గోవిందరెడ్డి అడిగిన ప్రశ్నకు విద్యాశాఖ ఉపమంత్రి జాన్ టి. ఎల్. శ్రీ మాలి జవాబుచెప్పారు.

"ఆయారాష్ట్రాల సంస్కృతి, ఆర్థిక, సాంఘికపరిస్థితులనూ వివరించే కరవ్రతాలను సమాచార, రేడియో మంత్రిత్వశాఖ సహకారంతో విద్యామంత్రిత్వశాఖ ప్రచురిస్తుంది" అని కూడా ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

అక్షరాస్యత ప్రచారానికి ప్రజలు ముందుకురావలె

హిమాయత్ సాగర్‌లో తెలుగు సాహిత్యసభను ప్రారంభిస్తూ ఎక్బోటే

హైద్రాబాద్, ఆగస్టు 23

హిమాయత్ సాగర్‌లోని సాంఘిక విద్యా ఆర్గనైజర్లకై నింగ్ సెంటర్‌లో తెలుగు సాహిత్యసమావేశాన్ని ప్రారంభిస్తూ స్థానిక స్వపరిపాలనా విద్యాశాఖామంత్రిగోపాల్ రావు ఎక్బోటే అక్షరాస్యత ఉద్యమంవల్ల ప్రజలు ఎక్కువ బాధ్యతను శ్రద్ధను తీసుకొని నిరక్షరాస్యతా నిర్మూలనకు కృషిచేయాలని కోరారు.

శ్రీఎక్బోటే ఇంకా ఇలా తెలిపారు. ప్రపంచమంతటా విద్యాభివృద్ధి జరుగుతున్నది. ఈ విషయమందు ఈ దేశము వయోజన విద్యానమన్యవల్ల వెక్కువశ్రద్ధవహిస్తున్నారు గోష్ఠులను సమావేశాలను జరుపుకున్నారు. వీరు తమ అనుభవాలకూడ గట్టుకొని నిరక్షరాస్యతా నిర్మూలనకు విశేష కృషి చేస్తున్నారు. నేడు అక్షరాస్యతా ఉద్యమం కొందరు విద్యావేత్తలకు ఒక వినోద కార్యక్రమంగా కాక అలమైన విశేష ప్రాధాన్యంగల ఉద్యమంగా రూపొందుతున్నది. అక్షరాస్యతా సమస్య సాంకేతికమైనదిగా రూపొందుతున్నది. వయోజనుల విద్యావంతులుగా చేయుటకు జరుపబడుతున్న ప్రయోగాలకు ప్రభుత్వం తనసహాయాన్ని ఇస్తున్నది. వయోజనుల మనస్తత్వం గ్రహించబడి విజ్ఞాన ప్రజారాశికి తగుమార్గాలు వెదకబడుతున్నవి. ఈ సభ జయప్రదం కావాలని నేను కాంక్షిస్తున్నాను.

(యు.పి.ఐ)

సంగీత శాస్త్రంలో పోటీలు

ఆలిండియా రేడియో వారిచే

న్యూఢిల్లీ, ఆగస్టు 23

సంగీతశాస్త్రంలో సూక్ష్మ కళాశాలలను అన్వేషించి వారిని ప్రోత్సహించే నిమిత్తం సంవత్సరంలో ఆలిండియా రేడియోవారు కర్నాటకసంగీతంలోనూ, హిందూస్థానీ సంగీతంలోనూ అఖిలభారత జాతీయ పోటీలను విస్తారంగా చేయడానికి నిశ్చయించారు. 16 ఏళ్ళవయస్సుపైన 21ఏళ్ళలోపు వయస్సుకలిగివుండి ఇదివరకెన్నడూ రేడియోద్వారా సంగీతం ప్రసారం చేయనివారున్నూ అథవాచేసివున్నా, 1954 అక్టోబరు 4వ తేదీకి అనంతరం మాత్రమే ప్రసారంచేసిఉన్నవారున్నూ యీ పోటీలలో పాల్గొనవచ్చును. అక్టోబరు నాలుగు, ఎనిమిదవ తేదీలు ముఖ్య ఆయా రేడియో కేంద్రాలలో ప్రాథమిక పోటీలు నిర్వహించబడతాయి. ఈ పోటీలలో పాల్గొనదలచినవారు నిర్ణీతమైన దరఖాస్తులలో కోరిన వివరాలను పొందుపరచివాటిని స్టేషను డైరక్టర్లకు సెప్టెంబరు 4వ తేదీలోగా అందజేయాలి ఆడవారికి మరి వారికి పోటీలు విడివిడిగా నిర్వహించబడతాయి.

హిందూస్థానీ సంగీతంలో తుది పోటీలు ఢిల్లీలోనూ, కర్నాటక సంగీతంలో తుదిపోటీలు మద్రాసులోనూ నిర్వహించబడతాయి. నవంబరు1నుండి 8వ తేదీలమధ్య ఢిల్లీలోనూ, అక్టోబరు 29 నుండి నవంబరు 3వ తేదీవరకు మద్రాసులోనూ యీ పోటీలు జరపాలని కార్యక్రమం నిర్ణయించబడింది. క్రిందటి సంవత్సరం జరుపుకున్నవారిని యీ పోటీలో పాల్గొనవలసి ఉన్నది.

ఆంధ్ర రెండవ ప్రణాళిక

29 నుండి కేంద్రంతో సంప్రదింపులు

కర్నూలు, ఆగస్టు 23

ఆంధ్రరాష్ట్రపు రు. 2456లక్షల రెండవ పంచవర్షప్రణాళిక గూర్చి కేంద్ర ప్రభుత్వం మరియు ప్లానింగ్ కమిషన్‌తో ఆంధ్రప్రభుత్వ ప్రతినిధులు ఆగస్టు 29వ తేదీనుండి ఐదురోజులు సంప్రదింపులుజరుపుతారు-ఆంధ్రప్రభుత్వతరఫున ఈ సంప్రదింపులలో ముఖ్యమంత్రి గోపాలరెడ్డి మరి ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్లానింగ్‌మంత్రి కళా వెంకటరావు రాష్ట్రప్రభుత్వ మరికొందరు ఉన్నతోద్యోగులు గవర్నర్ పండుతాల్ త్రివేది పాల్గొనగలరు. [యు పి-ఐ]

నేషనల్ రిలీఫ్ ఫండ్

ఉదారంగా విరాళాలివ్వాలని అభ్యర్థన

హయిద్రాబాద్, ఆగస్టు 23

రాజస్థాన్‌లో కాటక పరిస్థితులకు గురిఅవుతున్న రికి ఉత్తర రాష్ట్రములలో వరదలవల్ల నష్టపడినవారికి ఉదారంగా తోడ్పడుటకై నేషనల్ రిలీఫ్ ఫండ్‌కు విరాళాల ఇవ్వవలసినదిగా ముఖ్యమంత్రి రామకృష్ణారావు గారు రాష్ట్రప్రజలకు ఒక అపీల్ చేశారు.

మనం ఆరాష్ట్రంవేరు ఈరాష్ట్రము వేరు అని చిన్న దృక్పథాలతో చూడవలసిన పనిలేదు. దేశమంతా ఒకటే ఒకప్రాంతంవారు మరొకప్రాంతంలో ఏమైనా నష్టాలు కష్టాలుకలిగిన ప్రజల ఆదుకొనవలెను. ఉదాహరణకు బెంగాల్‌లో ఏదైనా కష్టం సంభవిస్తే అది మనదని భావించాలి కాని మనకు విమీ అంటేవట్టిదేదని తలచరాదు. ఈకాలమైన దేశంలో ఏమూల ఏది జరిగినా ఇంకొకప్రాంతంవారు ముందుకువచ్చి సహాయపడాలి.'' అనికోరారు.

(యు-పి-ఐ)

తొలగింపబడిన ఉపాధ్యాయుల మెమొరాండం

ప్రాంతీయభాషా పరీక్షల గూర్చి

హయిద్రాబాద్, ఆగస్టు 23

తొలగింపబడిన ఉపాధ్యాయుల సంఘ అడ్‌హాక్‌కమిటీ ఒకమెమొరాండమును రాష్ట్రవిద్యామంత్రి గోపాల్ రావు ఎక్బోటే, విద్యాశాఖ కార్యదర్శి మరియు పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టర్‌కు సమర్పించినది. ఇందు ఉపాధ్యాయుల తొలగింపు ఉత్తరువుల ఉపసంహరించి వారు ఆకలి బాధతో చావకుండా చేయాలని ప్రాంతీయభాషా పరీక్షలు జరుపబడిన వీటి స్టాండర్డు 4 వ స్టాండర్డుకన్నా ఎక్కువ ఉండగూడదని సెకండ్ పేపర్‌ను రద్దు చేయాలనికోరబడింది. ఉపాధ్యాయులకు దీనికి ప్రత్యామ్నాయంగా ఏదైనా సూచించబడిన సంస్థనుండి ఈ స్థాయి పరీక్ష టెస్టుఅయ్యే అవకాశాన్ని ఇవ్వాలి. ప్రాంతీయభాషా పరీక్షలు టెస్టుఅయ్యేవరకు ఉపాధ్యాయుల వార్షిక ఇంక్రిమెంట్లు ఆపివేయాలని గూడా ఈమెమొరాండములో తెలుపబడింది. (ఎ ఎన్-ఎస్)

పోర్చుగీసు ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు

హయిద్రాబాద్, ఆగస్టు 23

హయిద్రాబాద్ స్టేట్ రాష్ట్రమందలి పోర్చుగీసు ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరుగుతున్నవి.

నిరిసిల్ల తాలూకాలో గోవాలిబెరేషన్ ఐక్యసమితి ఆధ్వర్యాన ఇద్దరు ఉద్యమకారులు పోలీసులు జరిపిన కాల్పులలో మరణించిన వీరులకు సంతాపసభలు జరిగినవి. వీరులపట్ల సంతాపతీర్మానములు ఆమోదింపబడినవి.

జగిత్యాలలో విద్యార్థులు పురప్రముఖులు కలిసి పోరేంపుతీసిరి. శ్రీ ఎల్. నరసింహనారాయణరావు గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

వరంగల్ తాలూకా కాయంపేట గ్రామములో సంపూర్ణహర్తాళ్ జరిగినది. పోరేంపుజరిగిన పిదప గాంధీజీ స్టేజివద్ద బహిరంగసభ జరిగింది.

మానుకోటలో శ్రీ కె. ధారత్ లాల్, మధుసూదన రెడ్డి మరికొందరు 24 గంటల నిరశన దీక్షవహించిరి. పోరేగింపులో విద్యార్థులు, వర్తకులుపట్టణ కాంగ్రెసువారు పాల్గొనిరి.

నర్సంపేటలో అన్నిపార్టీలవారు ప్రదర్శనలలో పాల్గొనిరి. దుకాణములు, గిర్నీలు, హోటళ్లలు మూసివేయబడినవి. మార్కెటువద్ద బహిరంగసభ జరిగింది.

నల్లగొండ పట్టణంలో 19వ తేదీన అయిదు వందల మంది పోరేంపులో పాల్గొనిరి. బహిరంగసభలో పురప్రముఖులు శాసనసభ్యులు ఉపన్యసించిరి.

రేవు కార్మికుల స్థితిగతులు

విచారణాసంఘపు వేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 23

రేవు కార్మికుల (ఉద్యోగాల ప్రమాణాల) విచారణ సంఘం అరవ సమావేశం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సంఘంవారు తమ నివేదికను సెప్టెంబరు మొదటివారంలో ప్రభుత్వానికి అందచేస్తారు.

భారత ప్రభుత్వం యీవిచారణా సంఘాన్ని 1955 జనవరి 14 వ తేదీన నియమించింది. రైల్వేల మంత్రిత్వశాఖ సలహాదారు శ్రీ యస్. యస్. పసీస్టు దానికి అధ్యక్షుడు. మద్రాసు, బొంబాయి, కలకత్తాలలోనూ రేవు కార్మికుల (ఉద్యోగాల క్రమబద్ధం) పథకాలు ఏ విధంగా అమలు జరుపుతున్నదీ పరిశీలించడానికి ఆసంఘం నెలకొల్పబడింది. శ్రీయుతులు విన్సెంట్ జాన్, కె మిత్రర్: వి. వి. జయవంత్. యస్.సి. సేత్, ఎ యస్ చౌదరి, ఎ రామస్వామి మొదలియార్, జి యస్. ధారాసింగ్, అధీర్ బెనర్జీ, విశ్వనాథ్ దూబే ఆ సంఘములో సభ్యులు. శ్రీ డి. కె. సహకార్యదర్శి.

తూర్పు బెంగాల్‌కు ఇండియా సహాయం

వరదబాధితులకై రు. 1 లక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 23

తూర్పుబెంగాల్‌లోని వరద బాధితుల సహాయార్థమై భారతప్రభుత్వం పాకిస్థాన్ ప్రభుత్వానికి లక్ష రూపాయలు కానుకగా పంపినది. ఈకానుక ఇండ్లుకట్టుటకు పనికివచ్చే ఇనుపరేకులు వస్త్రముల రూపములో పంపబడినది.

వచ్చిన బెంగాల్ప్రభుత్వం వరదల వలన నష్టపడిన ప్రాంతాలలో వైద్య సహాయానికై ఒక మెడికల్ యూనిట్‌ను కూడా పంపినది.

శ్రీకృష్ణస్వామి ముదిరాజ్

ఢిల్లీనుండి రాక

హయిద్రాబాద్, ఆగస్టు 23

హయిద్రాబాద్ కాంగ్రెస్ కార్యదర్శి వ్యూహజి మేయర్ కె. కృష్ణస్వామి ముదిరాజ్, బొజ్జంనరసింహులు పెంటు (కొత్తఢిల్లీకి వెళ్ళి అఖిలభారత పెసుకబడినతరగతుల కేంద్రసేవక్ అధ్యక్షులు కంజాబ్‌రావు దేశ్‌ముఖ్‌తో హైద్రాబాదు పెసుకబడినతరగతుల సమస్యల చర్చించి బాపస్‌వచ్చారు.

శ్రీ బొజ్జంనరసింహులు ఇతరసభ్యులతో కాన్పిర్ పెసుకబడినతరగతుల సంఘరా ఆహ్వానంపై శ్రీ నగర్ వెళ్ళారు.

స్వాతంత్ర్య దినోత్సవాలు

హైద్రాబాద్, ఆగస్టు 23

(స్వాతంత్ర్య దినోత్సవాలవార్తలు ఇంకా మా కార్యాలయంలోనికి ప్రవహిస్తూనే యున్నవి- అవి అలస్యంగా వచ్చిన కారణాన ఆయా గ్రామాలపేర్లు మాత్రమే ప్రచురిస్తున్నాము. గో. వ. సం.)

ఆగస్టు 15వ తేదీన అందోలు తాలూకా నేరడగుంట, నర్సాపురం తాలూకా సాదుల్లనగరం, శిరిసిల్ల తాలూకా నామాపురము, భువనగిరి తాలూకా బీబీనగరం, నడాశివపేట, పాలాల తాలూకా అమీనాబాద్ గ్రామాలలోను భువనగిరి యువజన సంఘాలయందోను స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగినవి.

యాదగిరిపల్లి (గట్టు)పై పాఠశాల బాలబాలికలు స్వాతంత్ర్య దినోత్సవం జరిపిరి.

ఇల్లుకూలి ఒకరి మరణం,

17 మందికి గాయాలు

అజ్మీర్, ఆగస్టు 23

ఇక్కడ ఎడతెరిపిలేకుండా రెండు గంటలసేపు నిన్న జరిగిన వర్షంవల్ల నగర మధ్యభాగంలోని నాలాబార్ సందుకల ఒక ఇల్లు కూలిపడి ఒక మనిషినిలువునా చితికి పనిపోయినాడు; 17 మంది తీవ్రంగా గాయపడినారు

వీరిలో 17 మంది విక్టోరియా ఆస్పత్రిలో చేర్చబడినారు. వీరిలో నలుగురి స్థితి ఉపద్రవకరంగాఉన్నది.

ఉద్యోగపరిస్థితి

హయిద్రాబాద్, ఆగస్టు 22

హయిద్రాబాదులో 1955 జూలైనెలలో మొత్తంమీద ఉద్యోగ పరిస్థితి కథమానంలో పలనే ఉంటింది.

రోడ్ రోలర్ డ్రైవర్లు, కర్మాగారపు మిషన్ డ్రైవర్లు, సర్వేయర్లు సర్వే సూపర్‌వైజర్లు, సాంకేతిక సూపరింటెండెంట్లు, పోలీసు సర్వీసు కొరకు కన్నడ స్టెనోగ్రాఫర్లకొరకు ఉన్నట్లు, క్రొత్తగా వచ్చిన మెట్రిక్యులేట్లు, పట్టభద్రులు, నాన్ మెట్రిక్యులేట్లు, నిపుణత లేని కార్మికులు ఎక్కువగా ఉన్నట్లు నివేదించబడింది

1955 జూలై నెలలో 4875 మంది అభ్యర్థులు రిజిస్టరు కావించబడినారు. రాష్ట్రంలోఎంప్లాయ్‌మెంటుఎక్స్ఛేంజీలద్వారా 762 మంది ఉద్యోగాలలో నియమించబడినారు. వారిలో 35 మంది అభ్యర్థులు నిమ్నజాతులకు, కొండజాతులకు చెందిన వారున్నారు. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలోనిరైజిస్టర్లలో 1955 జూలై 31 నాటికి ఉద్యోగాలు దొరకకుండా ఉన్నవారి సంఖ్య 20643 ఉంటింది.

ట్రెయినింగు

హయిద్రాబాదు సెంట్రల్ క్రాఫ్ట్ ఇన్స్టిట్యూట్‌లో వివిధ భవననిర్మాణం ఇంజనీరింగు శాఖలలోను, వయోజన పౌరశిక్షణావధకం క్రిందనూ, మాజీ-సైనికుల కొరకు సాంకేతిక శిక్షణావధకం క్రింద ఉన్న వివిధ సాంకేతిక మరియు వృత్తి విద్యాసంస్థలలోనుమాజీ సైనికులు, వారిపై ఆధారపడియున్నవారు, సివిలియన్లు 368 మంది శిక్షణ పొందుతున్నారు.

ప్రాంతీయభాషల అభివృద్ధి

హిందీతో సమానంగా ఉండాలని కె. హనుమంతయ్య

బెంగ్లూర్, ఆగస్టు 23

ముఖ్యమంత్రి కె. హనుమంతయ్య ఇక్కడ మాట్లాడుతూ నిర్బంధంవల్ల కాక ఇతర పద్ధతుల ద్వారా ఒకభాషను జాతీయ భాష స్థాయిలోనికి తీసుకొని రావలని ఉంటుందని అభిప్రాయ పడినారు.

నిన్న సాయంత్రం క్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ బ్రాంచిని తెరచినసందర్భంలో మాట్లాడుతూ హిందీ నిర్వహింపవలసిన పాత్రను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. హిందీవాదులు దానిని బలవంతంగా ఇతర భాషలపై రుద్దవలని దేశపు ఐక్యతకు భంగకరమైన విధంగా వ్యవహరిస్తున్నారు. హిందీ ఇంకా ఎంతగానో అభివృద్ధి చెందవలసి ఉన్నదని ఒక జాతీయ భాషస్థాయికి అది రాలేదని అన్నారు వీరు. ఒక భాషను జాతీయ భాష స్థాయికి తెచ్చుటకై భాషను ఎంతో పరిపుష్టం చేయవలసే ఉన్నది. జాతీయ భాషతోపాటు ప్రాంతీయ భాషలకు సమానప్రాతినిధ్యం ఉండాలని కోరారు హనుమంతయ్య.

(యు-పి-ఐ)

ప్రవాస భారతీయులు

మనహృదయాలలో వారికి ఉన్నతస్థానం ఉండాలని శ్రీ పాటిల్

బొంబాయి, ఆగస్టు 23

బృహద్ భారతీయ సమాజ అధ్యక్షులు ఎస్. కె. పాటిల్ రంగూన్‌కు వెళ్ళుతున్న సందర్భంలో ఇక్కడ జరిగిన విడ్కోలుకు సమాధానమిస్తూ దూర దేశాలలో మన దేశ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తూ కష్టించి జీవిస్తున్నప్రవాస భారతీయులకు మన హృదయాలలో ఉదారమైన స్థానాన్ని ఇచ్చి ఆదుకొంటూ ఉండాలని ఆదేశాలలోని భారతీయుల జనసంఘాన్ని ఎన్నటికీ మరువరాదని అన్నారు.

పాటిల్ ఈ సందర్భంలో ప్రవాస భారతీయులు తాము ఉన్న దేశాలనే మాతృదేశాలుగా భావించి ఆదేశముల అభివృద్ధికి సౌభాగ్యానికి అన్నివిధాలా తోడ్పడవలెనని అక్కడి ప్రజలు లేక అదేశాలవల్ల నవతిల్లి ప్రేమను ప్రదర్శించ కూడదని సలహాఇచ్చారు.

బొర్నాలో శ్రీ పాటిల్ ఆగస్టు 27 నరంగూన్‌లో జరుగనున్న అఖిల ఆర్యజాతీయకాంగ్రెస్ వార్షికోత్సవాలలో పాల్గొని అధ్యక్షత వహిస్తారు, ఇండోనీషియా, సిలోన్ తదితరదూరప్రాచ్య దేశాలపర్యటించి అక్కడి భారతీయుల పరిస్థితుల విచారిస్తారు.

(యు. పి. ఐ)

లేఖలు

ఉపాధ్యాయుల కడగండ్లు

ఆర్యా!

నేటి ప్రపంచంలో భారతదేశమందు అక్షరాస్యుల సంఖ్య చాల తక్కువగానున్నదనే విషయం అందరికి తెలిసినదే, అందుకు భారతదేశ రాష్ట్ర ప్రభుత్వమువారు విద్యకుప్రాధాన్యము యిస్తూ రోజుకు రోజుకు పాఠశాలల సంఖ్యఅభివృద్ధిపరుస్తూ పూర్వతులజెట్ కంటే ఎక్కువ డబ్బు కేటాయించియున్నారు. పాఠశాలల అభివృద్ధిలో పాటు ప్రతిరాష్ట్రములో ఈ బీదఉపాధ్యాయుల కడగండ్లు తుడుచుటకు అనేక లాభదాయకములైన ప్రయత్నములు చేయుచున్నారు పూర్వకాలం నుండి ఉపాధ్యాయులకు జీతాలు లేని వారికికూడ జీతాలు నిర్ణయించి వారికి చేయుచున్నారు. ఉన్నత ప్రభుత్వోద్యోగులుకూడ అనేక పర్యాయములు ఉపాధ్యాయుల జీతముల హెచ్చింపు కొరకు ఆదేశించుకూడ ఉన్నారు.

కాని నేటి హయిద్రాబాదుప్రభుత్వమువారు పై విషయములందు తగు శ్రద్ధవహించనందునఉపాధ్యాయవర్గము కడ తీరని బాధను కలుగుచున్నది.

గత సంవత్సరము మెట్రిక్ ఉపాధ్యాయులకు హయిద్రాబాదు రాష్ట్రమందు ఒక సంవత్సరము కోర్సుపెట్టి సెకండరీ అలవెన్సుయింటిఅడ్డాలుగల అలవెన్సులు అన్నీయిచ్చి శిక్షణ జరిపిరి.

కాని ఈసంవత్సరమునుండి శిక్షణ పొందుతున్న మెట్రిక్ ప్యూపిల్‌టీచర్లకు ఒక యేడాదికోర్సు మాత్రము రెండు యేండ్లు చేయుట, పైగా సెకండరీ అలవెన్సు కరువుభత్యం ఇంటి అద్దె తీసివేయుట జరిగింది. భార్యాపిల్లలను యెడబాసి రెండేండ్ల పరకు బోర్డింగ్‌లోనివసించుట జరుగుచున్నది. ఈ విధముగా బీదఉపాధ్యాయులు పడుచున్న బాధలు వివరాత్రము గ్రహించక నానాటికి ఎక్కువ బాధలు కల్పిస్తున్నారు. ఈ బీదలు తమ అలవిడ్డలకుజీవితముండుటయేగాక ఒక పైపు బోర్డింగ్ఖర్చు, రెండవపైపు భార్యాపిల్లలఖర్చులు కష్టకిమించిన వానికంటే ఎక్కువై అప్పులపాలై నానాటికి నాదారిపోతున్నాను. కాన ప్రభుత్వమువారు పై విషయములకు స్పందించి తెచ్చుకొని పై అన్నివిధముల ఉన్న అలవెన్సులఇచ్చి కష్టములపాలు నుండి

ది బాంబెమ్యూచుయల్ లైఫ్ ఎస్యూరెన్సు సొసైటి లిమిటెడ్.

బాంబెమ్యూచుయల్ బిల్డింగ్, ఫోర్టు-బాంబె

నోటీసు

ది బాంబెమ్యూచియల్ లైఫ్ ఎస్యూరెన్సు సొసైటి లిమిటెడ్ సభ్యులయొక్క సామాన్య సాధారణ సమావేశము, బాంబె మ్యూచియల్ బిల్డింగ్, దాదాభాయ్ నౌరోజిరోడ్ (హార్నిబి రోడ్) ఫోర్టుబాంబె, లో ఉన్న సొసైటి కార్యాలయమందు 1955 సం॥ సెప్టెంబరు 15 వ తేది (గురువారము) నాడు సాయంత్రము 3-30 గంటలకు (ఇండియన్ స్టాండర్డ్ టైమ్) యీ క్రింది విషయములు చర్చించుటకు గాను జరుగునని యిందు మూలముగా నోటీసు యివ్వడమైనది.

1. 1954 సం॥ డిసెంబరు 31 వ తేదీతో అంతమయ్యే సంవత్సరపు డైరెక్టర్ల రిపోర్టు, ఆడిటెడ్ బ్యాలెన్సు షీట్, మరియు రివెన్యూ అకౌంటును పరిశీలించి ఆమోదించుట.
2. భారతయూనియన్‌లో చాల చోట్ల ముఖ్యముగా ఉత్తర బెంగాల్, ఉత్తర బిహార్ మరియు ఉత్తర అస్సాం ప్రదేశములలో వరదబాధితుల సహాయార్థం రామకృష్ణమిషన్ కు రు. 5,000/-లున్నూ, బాంబె రాష్ట్రపు ఆంటిట్యుబర్క్యులోసిస్ సంఘమునకు రు. 500/-లు యిచ్చిన విరాళములను ధ్రువపరచుట.
3. వరుస ప్రకారము విరమించే శ్రీ మదన్‌మోహన్ రుయా మరియు శ్రీ నారాయణ్ దండేకర్ స్థానములలో ఇద్దరు డైరెక్టర్లను ఎన్నుకొనుట. అర్హత ఉన్నది గనుక తిరిగి ఎన్నికకు అనుమతించినారు.
4. ఈ సంవత్సరమునకు ఆడిటర్లను నియమించి వారి వేతనమును నిర్ణయించుట

బొంబాయి 12-8-1955 | బోర్డువారి ఆజ్ఞ వల్ల. యం. వి. సోహోని. మేనేజరు.

హైద్రాబాదు పురపాలక సంఘము

హైద్రాబాదు పురపాలక సంఘపు బిల్లు యొక్క క్లాజు 5, సబ్‌క్లాజు 2-ఎ విషయమై హైద్రాబాదు పురపాలకసంఘము తీసుకొనిన నిర్ణయమును తిరిగి విచారించుటకు పురపాలకసభ్యుల ప్రతిపాదనను ఆలోచించుటకు హైద్రాబాదు కార్పొరేషన్ ప్రత్యేకసమావేశము పురపాలకసంఘపు హాలులో 1955 సం॥ ఆగస్టు 30 వ తేది మంగళవారము సా॥ 5-0 గంటలకు జరుగును

ప్రేమ్‌చంద్
పురపాలకసంఘ కార్యదర్శి.

హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్

హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషను యొక్క అడ్‌జర్న్డ్ సమావేశమును కార్పొరేషను హాలులో 1955 ఆగస్టు 30 వ తేది గురువారము సా॥ 5-20 గం॥ జరుపబడి ఈ క్రింది విషయములు చర్చించబడును.

(1) 1955 ఆగస్టు 4 వ తేది ఎజండా నెం. 20 యొక్క విషయములు 7 నుండి 9 వరకు మరియు 11 నుండి 14 వరకు.

(2) 1955 ఆగస్టు 9 వ తేది ఎజండా నెం॥ 21 యొక్క విషయములు 15 నుండి 20 వరకు.

(ప్రేమ్‌చంద్)
మునిసిపల్ సెక్రెటరి.

నేటిరాత్రి 2 రోజులు మాత్రమే నేటిరాత్రి

భరణి వారి

'చక్రపాణి'

(తెలుగు)

తా; భానుమతి, నాగేశ్వరరావు, సి. యస్. ఆర్;
దర్శకత్వము - రామకృష్ణ

రాజేశ్వర్, సికింద్రాబాద్.

ఆల్ ఇండియా ఫిలిమ్ కార్పొరేషన్.

నేటిరాత్రి నేటిరాత్రి

బిమల్‌రాయ్ సమర్పించు

'అమానత్'

తా; భారత్‌భూషణ్, చాంద్ ఉస్మాని, ప్రాణ్,

ప్యాలెస్ కమల్

హయిద్రాబాదు హయిద్రాబాదు

25-8-55 నుండి అజంతా టాకీస్, సికింద్రాబాదు.

పోర్చుగీస్ ప్రభుత్వ ఆదేశం

భారత జాలరుల నౌకల పట్టుకొనవలసినదిగా

కార్వార్, ఆగస్టు 22

వంజ్‌దేవ్ దీవిలోని పోర్చుగీస్ సైనిక శిబిరానికి ఈ దీవికి సమీపంలో భారతదేశపు జాలరుల నౌకలువిమైనా వచ్చిన పట్టుకొన వలసినదిగా ఆదేశమివ్వబడినదని తెలుస్తున్నది. పోర్చుగీస్ అధికారులు ఇట్టి రహస్య ఉత్తర్వుల ఇచ్చినట్లుల ఆజాద్ గోమాంతక దళంవారు తెలుపుచున్నారు.

ఆజాద్ గోమాంతక దళంవారు సరిహద్దుల వెంట పోర్చుగీస్ వంద మాంగదళంవారు తిరిగేది లేనిది అప్రోకి తీయుటకై తమవారిని కొంతర్ని రహస్యాటుచేసినది. వంజ్‌దేవ్ దీవి కార్వార్ కోస్తాకు మూడుమైళ్ళ దూరంలో గలదు. (యు-పి-ఇ)

సమాజ వాది యువకసభ

స్థానికశాఖ నిర్మాణానికి ప్రయత్నం

హైద్రాబాద్, ఆగస్టు 23

సోషలిస్టు పార్టీ కార్యాలయంలో సమావేశమై సమాజవాది యువకసభ ఏర్పాటు నిర్ణయాన్ని తీసుకొన్నారు. ఈ సమావేశం సెప్టెంబర్ 15 వరకు దీనికిగాను సభ్యుల చేర్పించుటకు నిర్ణయాన్ని తీసుకొన్నది. సమావేశానికి ఎస్. కృష్ణన్ అధ్యక్షత వహించారు. ఒక అడ్‌హాక్ కమిటీనూ ఏర్పరచుకొనినది. ఇందలి సభ్యులు డాక్టర్ ఎర్నెస్టు కెల్వాకే, లీలావతి, మిస్ కెల్వాకే, శ్రీరాములు, ఎస్- కృష్ణన్ మై- ఎస్- రావు- ఎస్- సాంబశివార్తి.

[యు-పి-ఐ-]

క్రొత్త పార్టీ ఆవశ్యకత

తాను అనుసరిస్తున్న విధానానికి డాక్టర్ లోహియా సమర్థన

కాన్పూర్, ఆగస్టు 23

తిరుగుబాటు పి. ఎస్. పి. నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా ప్రజల కష్టాలు రోజురోజుకూ తరిగిపోతున్నవని కాంగ్రెసువారిని గూర్చి సరిగా చూడ్డానికి ప్రాతినిధ్యంవహించేందుకు దేశం దేశంలో తనప్రతిపక్షం లేదని డాక్టరు రామమనోహర లోహియా చెప్పారు. తాను పి. ఎస్. పి. సమర్థవంతంగా లేదని అందువల్ల క్రొత్త పార్టీని స్థాపించవలసిన అవసరం కలదని తీర్మానించారు. ఇట్టిపార్టీయే నిజమైన సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించగలదని ఇతర రాజ్యాలు స్థాపింపలేవని వీరు అభిప్రాయమై ఉన్నది.

డాక్టరు లోహియా ఇంకా ఇలా తెలిపారు-

పి-ఎస్-పి- మిచ్చిన్నంకావడంవల్ల కాంగ్రెసు బలపడగలదని తలవవలసిన అవసరంలేదు- క్రొత్త పార్టీని విస్తరచడంచేతనూ కాంగ్రెసుకు బలవరచినటులకాదు- పి-ఎస్ పి- ప్రస్తుత పరిస్థితులల్లో కాంగ్రెసుకు ఎన్నికలకి ఓటింపలేదు దానిబదులు సమీపభవిష్యత్తులో విస్తరణచేసే సోషలిస్టు పార్టీ వచ్చే జనరల్ ఎన్నికలలో కాకపోయినా తర్వాత ఎన్నికలలో కాంగ్రెసును ఓడింపగలదు. (యు-పి ఐ)

బొంబాయి రాష్ట్రంలో భూమి సంస్కరణలు

అసెంబ్లీలో బిల్లుప్రతిపాదన

పూనా, ఆగస్టు 23

బొంబాయిరాష్ట్ర రెవిన్యూ వ్యవసాయమంత్రి ఎస్ హిరే 1948వ సంవత్సరపు బొంబాయి కౌలుదారీవ్యవసాయ భూములపట్టాకి సేదు రాష్ట్ర అసెంబ్లీలో సవరణను ప్రతిపాదించడం ద్వారా బొంబాయి ప్రభుత్వ భూ సంస్కరణలలో విప్లవాత్మకమయిన చర్యను తీసుకొంటున్నది.

ఈ సవరణ ద్వారా బొంబాయి ప్రభుత్వం దున్నేవారికే భూమిలో ఆశయాన్ని సాధింపదలుస్తున్నది. (యు-పి-ఐ)

రాష్ట్రాల ట్రాన్స్‌పోర్టు కమీషనర్లు

ఢిల్లీలో సమావేశం

కొత్తఢిల్లీ, ఆగస్టు 23

అంతర్ రాష్ట్రీయంగా మోటార్ బండు ఇతర శకటముల రాకపోకల ఏర్పాట్లను హైద్రాబాద్ భవనంలో సమావేశమవుతున్న ట్రాన్స్‌పోర్టుకమీషనర్లు చర్చిస్తున్నారు.

కార్మికప్రభుత్వ ట్రాన్స్‌పోర్టుశాఖా కార్యదర్శి ఎన్. ఎమ్. అయ్యంగార్ వీరి సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నారు.

రాష్ట్రాలమధ్య రవాణా ఏర్పాట్ల పునర్నిర్మాణానికి ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు చేయబడవలెనన్న నిపుణుల సూచనమేరకు సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించినది. రాష్ట్రాలలోని రోడ్ ట్రాన్స్‌పోర్టు వ్యవస్థను పునర్నిర్మాణం చేయవలసిన ఆవశ్యకత అధికంగా కలదని ట్రాన్స్‌పోర్టు కమీషనర్లు భావిస్తున్నారు. రాష్ట్రాలలో ట్రాన్స్‌పోర్టు పౌరకార్యాల ఇబ్బందులు తొలగించుటకై తెలుపుతున్న తీర్మానం కంచర్ల ప్రణాళిక స్కీములు ఇతర అభివృద్ధికార్యక్రమాలకన్నా గా పూర్తి చేయవలసిన రాష్ట్రీయ ట్రాన్స్‌పోర్టు పరిపాలనలో కేంద్రం సహాయం చేయవలసిన సహాయం ఆవశ్యమైనదని కలచబడుతున్నది. భారతదేశమంతటా మోటార్ శకటాలపై ఒకేరీతి పన్నుండాలన్న ప్రతిపాదనకూడా అంగీకార యోగ్యంగా ఉన్నదని భావింప బడుతున్నది. (యు-పి ఐ)

పశ్చిమ పాకిస్తాన్ ఏకీకరణ బిల్లు

ముస్లింలీగ్ - యునైటెడ్ ఫ్రంటుల చర్చ

కరాచి, ఆగస్టు 23

ఇక్కడ జేజిసుండి ప్రారంభమయ్యే కాగల పాకిస్థాన్ రాజ్యాంగ నిర్మాణ పరిషత్తులో ప్రవేశపెట్టబోయే ఒక యాక్ట్ బిల్లును ముస్లింలీగ్ మరియు యునైటెడ్ పార్టీ ఫ్రంట్ సభ్యులు సమష్టిగా సమావేశమై చర్చించారు.

ఈ బిల్లుకు ఇర్పుటివరకు నూరునవరణలు వచ్చినవి. దీనిపై ముస్లింలీగ్ యునైటెడ్ ఫ్రంట్ లమధ్య ఒక అంగీకారం కుదిరినది గాని ఇంకా యునైటెడ్ ఫ్రంట్ పైభరి దాని నాయకుడు ఫజులుల్‌హక్ ఢాకా నుండి తిరిగివచ్చిన తర్వాతగాని తేలదు. నేడు ఈ బిల్లు సభలో రెండవ బిటమ్‌గా చర్చకు పెట్టబడుతున్నది.

న్యాయమంత్రి కె. కె. దుర్రానీ ప్రతిపాదించే తొలిప్రతిపాదన సెలక్టు కమిటీకి నివేదికను సమర్పించుటకై ఇవ్వబడిన గడువును పొడిగించుటకు ఉద్దేశించబడినది.

ఇటీవల రాజీనామాఇచ్చిన హెచ్. ఎస్. సుహ్రవర్దీ స్థానంలో దుర్రానీ కొత్త లైడర్ మెజార్‌గా నియమించబడినాడు. దుర్రానీ ప్రతిపాదనను అవామీ లీగ్ మరియు ఇతర స్వతంత్ర సభ్యులు తీవ్రంగా వ్యతిరేకింపగలరని తెలుస్తున్నది. (యు-పి-ఐ)

ఆంధ్ర-మద్రాస్ సరిహద్దు వివరాలు

పరిష్కారానికై గమనింపబడే అంశాలు

మద్రాస్, ఆగస్టు 23

ఆంధ్ర మద్రాసురాష్ట్రాలమధ్యగల సరిహద్దువివాదాలపరిష్కారాన్నిగూర్చి నిర్ణయించడానికి ఆంధ్రాసులాహనసభ ప్రశ్నోత్తరాలనడుమయంలో వేయబడినప్రశ్నలకు అర్థికమంత్రి శ్రీసుబ్రహ్మణ్యం ఈదినమ సమాధానాల ప్రకటనగా ఇవి పరిష్కరింపబడగలవని సమాధానమిచ్చారు.

(1) ఈ వివాదగ్రస్థ ప్రాంతాల భవిష్యత్తును తేల్చడానికి ఉభయరాష్ట్రాలమధ్య నిర్ణయించబడే సరిహద్దు మధ్యలో కాదుగూడదు. (2) గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని వివాదగ్రస్థప్రాంతాల విభజించాలిగాని గ్రామాలకు విభజించరాదు. (3) మిగిలిన శాతముకన్నా ఎక్కువమంది ఆంధ్రులున్నగ్రామాలు ఆంధ్రరాష్ట్రంలోను అదేవిధంగా 50 శాతముకన్నా ఎక్కువ తమిళులున్నగ్రామాలు మద్రాస్ రాష్ట్రంలోను కలుపబడాలి. 4. సరిహద్దుల నిర్ణయించడంలో భాగోళిక అంశాలు అనగా గుట్టలు నదులు అర్థిక తదితర విషయాలు దృష్టిలోనికి తీసుకోవాలి. (యు-పి-ఐ)

వాడేబ్యూవ్యాపారులు

గుబ్బా బుచ్చయ్య గారి

వెంకటేశం కమీషన్ ఏజంటు

(కల్దారురోటు)

హైద్రాబాద్ 23-8-1955

120 శేర్ల పల్లా ఒక్కంటికి

పనసు	200-0-0	220 0-0
తెనుకు	30 0-0	33-4-0
దొడ్డుబియ్యం	39 0-0	41-0-0
సెంబర్లు	42-0-0	44-0-0
సాంబర్లు	48 0-0	53-0-0
నూకలు	23 0-0	30-0 0
గొట్టెబియ్యం	35-0-0	36-0 0
కందులు పెద్దవి	36-0-0	38-8 0
కందులు చిన్నవి	33-11-0	339--0
మినుములు	40 0-0	42 0-0
లంకలు	27-0 0	29-0-0
శెనగలు	27-0-0	31-0-0
ఉలవలు	20-0-0	22-0 0
వెల్లం	30-0 0	34-0-0
తెల్లజొన్నలు	23 0 0	26-0 0
మిరపకాయలు	100-0 0	130-0-0
ఉల్లిగడ్డ కొత్తది	14-0-0	16-0-0
ఉల్లిగడ్డ పాతది	20 0 0	22 0-0
చింతపండు	25-0-0	30 0-0
తనుములు	28-0-0	29-0-0
తెల్లనువ్వులు	70-0-0	80-0-0
ఇలాతిపలుకోలు చిన్నది (నం. 18)	40-0-0	
బోధనకర్రి (నం॥ 1 కి)	69-0-0	
ఆముదాలు	33-8 0	34-4-0
పెద్దకందిపప్పు	46 0-0	47 0 0
చిన్న కందిపప్పు	40-0-0	41-0-0
శనగపప్పు	38-0-0	40-0-0
పెసరపప్పు	45-0-0	46 0-0
మినుపపప్పు	50-0-0	58-0-0
లంకపిండి	37-0-0	
యిప్పపలుకు	40-0-0	412.-0

16 శేర్ల మణుము

ధనియాలు	10-0-0	11-12-0
వాము	6-8-0	7-0-0

12 శేర్ల మణుము

అల్లం	2-8 0	4-0-0
యెల్లిగడ్డ	2-4-0	4 0-0
వల్కుమూసె	11-4-0	11-8-0

40 శేర్ల మణుము

నెయ్యి	100-0-0	120 0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించి ముంగిట్టినవరుకులు పంపవచ్చు తెప్పించవచ్చు

వెండి బంగారు ధరలు

నమూజాల రాఘులుగారి చంద్రయ్యగారి దుకాణం సిద్దంబరుబజారు- హైద. టెలిఫోన్ నెం. 4890

హైద్రాబాద్, ఆగస్టు 23

బంగారము- (మూస)	1 తు॥	95 0-0
అశోక చీర		95-8 0
నవరత్న-		61-10 0
వెండి-	100 తు॥ కి	164 0-0
చిల్లర	1 తు॥	1-10-6

రేడియో

హైద్రాబాదు

411.0 మీటర్లు (730 కి॥ హెర్ట్జ్)

గురువారం, ఆగస్టు 25

ఉ॥ 6-50* సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమవివరణ 7 00 తె. వా., 7-15 షేక్‌కబీర్ సాహెబ్ పఠనం 7-45 గీత్ 8-00 ఆం. వా., 8 15 హిం. వా., 8 30 ఎన్. తిరుపాడే ఖయాల్ 8 45 భజన్, గీత్ 9 00 *ప్రసార సమాప్తి.

మ॥ *12-30 రాగధరి (భ) 12-50 మ. వా. 1-00 ప్రెస్ సంసార్ 1-45 వేణువు (భ) 1-50 తె. వా. 2-00 *ప్రసార సమాప్తి.

3-45* పాఠశాలలకు తెలుగు వాఙ్మయ ప్రారంభదశ: అజ్ఞాతయుగము ప్రసంగము తరువాత సంగీత వాద్యములు సారంగి 4-15 ప్రసారసమాప్తి

సా॥ 5-30 ఎన్ తె. కర్నాడే. ఖయాల్ 5-45 భజన్ 6-00 గీత్, భజన్ 6 15 ఫాతిమాసుల్తానా, గీత్, భజన్ 6 30 హైద్రాబాద్‌లో ఆటలు ప్రసంగం (ఇంగ్లీషు) 6 40 స్థానికప్రకటనలు 6-45 గ్రామ సీమ (పిల్లలకు) కథ, కాశయ్యశాస్త్రి (భ) మీకు తెలుసా? 7-00 తె వా, 7-15 గ్రామ సీమ హైదరాబాద్‌లో నిర్బంధ ప్రాథమిక విద్య, ప్రసంగము, శరీరపోషణ విటమిన్లు, వ్యాధినిరోధకపదార్థములు ప్రసంగము మాతా సంరక్షణ: ప్రసవానికి ముందు ప్రసంగము, దోరబాలి పుట్టుటలు, 7 45క. వా, 8 00 అంధయాత్రా గోపుర నిర్మాణము ప్రసంగము (విజయవాడనుండి రికా) 8-15 గీత్, భజన్ 8-30 ప్రసాద్ గీత్ (ఎ. ఇ) 9-00 ఆం. వా. 9-15 ఉ. వా. 9 30 షేక్‌కబీర్ సాహెబ్, వయోలిన్ 10-00 సంగీత ప్రశ్నావళి, 10-30 * ప్రసార సమాప్తి.

మాజీ సైనికులకు సాంకేతిక శిక్షణ

హైద్రాబాద్, ఆగస్టు 23

కార్మికమంత్రిత్వశాఖచే నడుపబడుతున్న శిక్షణ కేంద్రములలో 1955-56 కొరకు వృత్తి విద్య సాంకేతిక శిక్షణ పొందుటకు ప్రతి మాజీ సైనికునికి నెల 1 కి రూ. 25 ల స్కాలర్‌షిప్ నుండాలుచేయుటకు రక్షణ మంత్రిత్వశాఖ ఒక సౌకర్యం కల్పించినది.

కనుక వృత్తి, సాంకేతిక శిక్షణ పొందగోరు మాజీసైనికులు, తమకు సమీపంలో ఉన్న ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజికి వెంటనే దరఖాస్తు పెట్టుకోవాలి, దరఖాస్తుదారులు శిక్షణ పొర్యభాగములు, హాస్టల్ సౌకర్యములు మొదలగువాటిని గురించి ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజినుంచి తెలుసుకోవచ్చును.

For your sweet Pleasure

Nutrine Quality

THE NUTRINE CONFECTIONERY CO. LTD., CHITTOOR ANDHRA.

SWEETS

హైద్రాబాదు, సికింద్రాబాదు పట్టణములకు సోల్ ఏజంట్లు

ది రాయల్ హోటల్

నాంపల్లి రైల్వేస్టేషనుకు ఎదుట, హైద్రాబాదు.

స్టాకిస్టులు

హైదరాబాదు:

రోజ్ బిస్కట్ సెంటర్, 9 మో...
ఒలింపియా కేఫ్, స్టేటు...
మార్నింగ్ పోస్టు కేఫ్, ...
ముల్లాఅబ్దుల్ కాదర్ ముల్లాఫిదాఅలి, ...
టి సిండికేట్ ...
నేషనల్ బిజినెస్ సెంటర్, కాదర్‌మార్కెట్.

సికింద్రాబాదు:

పంజాబ్ నేషనల్ హోటల్ అండ్ బార్
స్టేషనరోడ్, ఫోన్, నెం. 6200.
హెల్త్ ఎంపోరియమ్,
స్టేషనరోడ్.
డిలైట్ రెస్టారెంట్
పైగాటాకిస్ రోడ్.
బుటాని సెంటర్
తె. ఇ యం. హోస్టిటల్ ఎదుట.

మీవివాహిత జీవితము సుఖముగా

నున్నదా?

లేకున్న.....

మీరు స్వయముగా ప్రఖ్యాత డాక్టర్ చోహాన్ సలహాలను పొంది సమస్త రోగములనుండి విముక్తి పొందండి. వీరు అన్నిరకముల బలహీనతకు (నపుంసకత్వము, యింద్రియ నష్టము, నిద్రాస్థలనము, అతిమూత్రము, మరియు సమస్త క్లిష్ట స్త్రీవ్యాధులు మొదలగు) వాటిని గ్యారంటీగా చికిత్సచేయుదురు.

రహస్య వ్యాధులకు రహస్య చికిత్స

సమయములు. ఉ॥ 8 గం॥ 1 వరకు, సా॥ 4 గం॥ 9 గం॥ వరకు.

కుల్‌దీప్ మెడికల్ హాల్

నాంపల్లిచమన్ సయీద్యఖ్యాంగా ఎదుట హైద్రాబాద్.

నేటిరాత్రి నేటిరాత్రి

అద్భుత సాహసకృత్యములతో నిండిన చిత్రము.

శారద్ ప్రొడక్షన్స్ వారి

"ఊంచిహవేలీ"

తా॥ నిరూపరాయ్, కరణదివాన్, లలితాపవార్, భగవాన్, యశోదరకట్టు.

రాయల్ కృష్ణ మనోహర్

హైద్రాబాదు. సికింద్రాబాద్.

గిరిష్ చిత్రా రిలీజ్.

ఆగస్టు 26 వ తేది శుక్రవారము బ్రహ్మాండమైన విడుదల.

మహత్తర తెలుగు నాటకము చిత్రములో రానున్నది.



[Cima]

వినోదా వారి 'కన్యాశుల్కం'

(తెలుగు)

తా, సావిత్రి, యస్.టి.రామారావు, యస్.జానకి, సి.యస్.ఆర్.

దర్శకత్వము: పి. పుల్లయ్య.

కమల్ ప్యారడైజ్

హయిద్రాబాదు. సికింద్రాబాద్.

చమియా రిలీజ్.

4 వ సంయుక్త వారము

మీ కుటుంబమున పెండ్లికాని కూతురుగాని, చెల్లెలుగాని యున్న ఆమెకు ఈ చిత్రమును చూపించిన ఆమెకు వెలుగునిచ్చిన వారు కాగలరు. వినోదము, ఉత్సాహము కలిగించు మహత్తర చిత్రము.

విఠల్ ప్రొడక్షన్స్ వారి 'కన్యాదానం' తెలుగు

తా: శాంతారావు, సి. యస్. ఆర్, రాజనాల, దొరస్వామి, జానకి, బాలసరస్వతి, రమాదేవి, చంద్రకళ. హేమలత.

సాగర్ చిత్ర మార్కండేయ

హైద్రాబాద్. సికింద్రాబాద్. వర

Trupix హన్స పిక్చర్స్ రిలీజ్.

వ్యవసాయ కుటుంబాలు

సగటు వార్షికాదాయం గూర్చి సర్వే

న్యూఢిల్లీ, ఆగస్టు 23

దేశపు మొత్తంమీద వ్యవసాయ [illegible] వార్షికాదాయం [illegible] ప్రదేశ్‌లో [illegible]యం 551 రూ [illegible] త ప్రభుత్వం [illegible]లు స్తున్నది. [illegible] ఆదాయం అన్ని [illegible]క్కువ. అక్కడ [illegible]ండికి సగటు వార్షి [illegible]64 రూ. పెరాయ్‌మండ [illegible] ఆదాయం అన్ని మండలాల [illegible] తక్కువ. అక్కడ రాబడి 428 [illegible]లు మండలంలో ఆదాయం [illegible], దక్షిణ మండలంలో ఆదా [illegible]24 రూ కేంద్ర మండలంలో [illegible]యం 512; రూపాయలు.

వ్యవసాయ కార్మిక కుటుంబాల [illegible] ఆదాయంలో నూటికి 79 2 వం [illegible] పరకు పొలం పనిద్వారా లభి [illegible]స్తోంది. ఇతర విధాల రాబడి 10 2 వంతులు మాత్రమే, భూమిమీద వచ్చే [illegible]యం మొత్తం రాబడిలో నూటికి [illegible]వంతులు, కాపు, కట్టలు, కౌలు [illegible]గారాల అమ్మకం ద్వారా [illegible] 96 వంతులు రాబడివస్తోంది. ఇంత విపులంగా ఇట్టినర్వే జరపడం ఆసియాలోనల్లా ఇదే ప్రథమం. ప్రస్తుత నివేదిక ఉత్తర మండలాన్ని మరించింది; మిగతా నివేదికలు క్రమేణా ప్రకటించబడతాయి.

ఢిల్లీలో బాలభవనం

న్యూఢిల్లీ, ఆగస్టు 23

"ఢిల్లీలో బాలభవనం నిర్మించేందుకుగాను భారతప్రభుత్వం ఆ భవన నిర్మాణ సంఘానికి కొంత భూమి మంజూరుచేసింది. ఈ భవన నిర్మాణానికి సంబంధించిన అంచనాలూ, ప్లానులూ, ప్రస్తుతం తయారీలోవున్నాయి" అని యీనాళ రాజ్యసభలో శ్రీ నబాబ్ సింగ్‌చౌహాన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి డాక్టర్ కె ఎల్. శ్రీమాలి జవాబు చెప్పారు.

వరద బాధితులకు రెడ్‌క్రాస్ సంస్థ సానుభూతి

కొత్తఢిల్లీ, ఆగస్టు 23

ఇండియాలో వరద బాధితులకు అమెరికన్ రెడ్‌క్రాస్ సంస్థవారు సానుభూతి తూపి సందేశం, రెడ్‌క్రాస్ సంఘాల లీగ్‌వారు ఈ బాధితులకు సహాయపడాలని కోరినందుకు మేము చాలా కృతజ్ఞులం' అని ఇండియన్ రెడ్‌క్రాస్ సంఘంవారు అమెరికన్ రెడ్‌క్రాస్ సంస్థ వారికి లేఖను పంపారు.

గతసంవత్సరం ఇదే ఋతువులో ఇండియాలో వరదలవల్ల బాధ పడిన వారికి అమెరికన్ రెడ్‌క్రాస్ సంఘం వారు 60,000 డాలర్ల విలువగల మందులను, వస్త్రాలను పంపారు.

1857 సిపాయి తిరుగుబాటు ఉత్సవం

న్యూఢిల్లీ ఆగస్టు 22

భారతదేశమంతటా 1857 సిపాయి తిరుగుబాటుశతాబ్దిని, జాతీయోత్సవంగానూ ఆలోచన ఉన్నదా అన్నదిక ప్రశ్నకు ప్రత్యుత్తరంగా కేంద్రం ఆలోచనం ఆలోచిస్తున్నదిగాని ఇంకా నిర్ణయం తీసుకోబడలేదని శ్రీదాతార్ అన్నారు.

భారత పౌరసత్వం

పాకిస్థాన్ పౌరుల దరఖాస్తులు

న్యూఢిల్లీ, ఆగస్టు 22

1952 అక్టోబరు 15వ తేదీనుంచి ఇప్పటివరకూ మొత్తం 6,923 మంది పాకిస్థాన్ పౌరులు భారత పౌరసత్వాన్నాశించి దరఖాస్తులు పెట్టుకున్నారని యీనాళ లోక్‌సభలో శ్రీ ఎమ్ ఆర్. కృష్ణ అడిగిన ప్రశ్నకు దేశీయ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ బి ఎన్ దాతార్ లిఖితపూర్వకముగా జవాబు చెప్పారు.

'ఇండియా, పాకిస్థానులకు పరస్పర వలసల నిమిత్తం పాస్‌పోర్టులూ, వీసాలూ యిచ్చేపద్ధతి 1952 అక్టోబరు 15వ తేదీన అమలులోకి వచ్చిందని కూడా ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

విశాఖ పట్టణంలో డ్రైడాక్ నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 23

"విశాఖ పట్టణంలో డ్రై డాక్ నిర్మాణం నిమిత్తం ఒక్రిటిషు కంపెనీని శాశ్వతికంగా సలహాదారుగా నిర్ణయించారు. నిర్మాణాన్ని గురించిన ఒక ప్రాథమికనివేదికను తయారుచేయవలసిందని ఆరుగురిని కోరడం జరిగింది' అని లోకసభలో శ్రీ టి. సి. సోధియా అడిగిన ప్రశ్నకు ఉత్పత్తిశాఖ ఉపమంత్రి శ్రీనరేశ్ చంద్ర సమాధానం చెప్పారు

'ప్రాథమిక నివేదికను పరిశీలించిన అనంతరం ఆరుగురిలో ఒక్కరిని చేసుకుని విషయమై మరికొంత పరిశీలించబడతాయి' అని కూడా ఆయన తన జవాబులో పేర్కొన్నారు.

మూడవ తరగతి పెట్టెలలో వంతాలు

కొత్తఢిల్లీ, ఆగస్టు 23

భారత రైల్వేలలోని 926 మూడవ తరగతి పెట్టెలలో విద్యుత్ పంఖాల అమర్చబడ్డాయి- అని రైల్వే శాఖామంత్రి శ్రీ ఎం. వి. అయ్యర్ లిఖితపూర్వకముగా జవాబుచెప్పారు- ఒక ప్రశ్నకు రాజ్యసభలో-

వరదబాధితులకు సహాయం

కొత్తఢిల్లీ, ఆగస్టు 23

అఖిలభారత కాంగ్రెసు కమిటీ ఉత్తరప్రదేశ్, బిహార్, పశ్చిమబెంగాల్, అస్సాం పి- సి- సి లద్వారా రు 28 లక్షల వరదబాధితులకై పంపించినది. (యు- పి- ఐ)

అణుశక్తి శాస్త్రజ్ఞుల సమావేశం

జెనీవా. ఆగస్టు 23

నాలుగు అగ్రరాజ్యాలు మరియు కెనడా జర్మన్ల సైంటిస్టుల 'అణుశాస్త్రజ్ఞులు అణుశక్తి శాంతియుత ఉపయోగంలో ఇమిడివున్న సాంకేతిక విషయాలు' చర్చించడానికి త్వరలోనే కెనీవాలో ఒక సమావేశాన్ని జరుపుతారు. సమితి సమాచార బ్యూరో నేడు ఈ విషయాన్ని వెల్లడిచేసినది. (యు. పి- ఐ)

ఆజాద్ గోమాంతక దళ్

బెల్గాం, ఆగస్టు 23

బొంబాయిలో ఈనెల 31వ తేదీన ఆజాద్ గోమాంతకదళ్ సభ జరుగుతుంది. ఇందు గోవా ఉద్యమ ప్రస్తుత పరిస్థితి సమీక్షించబడి భవిష్యత్ కార్యక్రమం నిర్ణయించ బడుతుంది. [యు. పి. ఐ]

వికలాంగులకు కృత్రిమ అవయవాలు

బొంబాయిలో శిక్షణ కేంద్రం

బొంబాయి, ఆగస్టు 23

భారతదేశంలోని వికలాంగులైన మాజీ యుద్ధసైనికులకు పునరావాస శిక్షణ కేంద్రం ఒకటి బొంబాయిలోని కింగ్ ఎడ్వర్డు మెడికల్ హాస్పిటల్‌లో యీనెలలో నెలకొల్పబడనున్నది ఆ కేంద్రంలో వికలాంగులకు కృత్రిమ అవయవాలను సమకూర్చేశాఖ, భౌతిక చికిత్సా శాఖ నెలకొల్పబడతాయి. అంతేగాక అట్టి వికలాంగులకు ఆత్మాభిమాన పద్ధతులలో వృత్తిశిక్షణ కూడ యివ్వబడుతుంది.

భారతప్రభుత్వం, బొంబాయి ప్రభుత్వం, బొంబాయి కార్పొరేషను సమష్టిగా మాజీసైనికుల పునరావాస సమాఖ్య, అంతర్జాతీయ కార్మిక సమాఖ్య, ఐక్యరాజ్యసమితి సాంకేతిక సహాయ నిర్వహణ శాఖల తోడ్పాటులో ఈ కేంద్రాన్ని నెలకొల్పుతున్నాయి.

ఐక్యరాజ్యసమితి సాంకేతిక సహాయ నిర్వహణశాఖ వారు ఐక్యరాజ్యసమితి పునరావాస కార్యనిర్వాహక శాఖ 1955 మార్చిలో యీ ప్రాజెక్టుమంజూరు చేసింది భారత ప్రభుత్వాధికారులతో సంప్రతించి నివేదిక తయారు చేయడానికి భారతదేశానికి పంపారు. ఆయన భారత దేశానికి వచ్చి పరిశీలనలు జరిపి యీప్రాజెక్టును నిర్వహించడానికి నలుగురు అంతర్జాతీయ నిపుణులను, సాంకేతిక పరికరాలను ఐక్యరాజ్యసమితి సమకూర్చాలని సిఫారసు చేశారు భారత ప్రభుత్వం ఆయన సిఫారసులను సూత్రప్రాయంగా ఆమోదించింది.

ఐక్యరాజ్యసమితి సాంకేతిక సహాయ నిర్వహణశాఖ యిప్పటికి ఇద్దరు నిపుణులను సమకూర్చింది- మరొకనిపుణిని మాజీసైనికుల పునరావాస సమాఖ్య, అంతర్జాతీయ కార్మిక సమాఖ్య నాల్గవ నిపుణుని సమకూర్చగలదు.

ఈ లుగురు నిపుణులు బొంబాయిలోని కింగ్ ఎడ్వర్డు మెడికల్ హాస్పిటల్‌లోని స్థానిక సిబ్బందికి శిక్షణ యివ్వగలరు. త్వరలోనే యీ కేంద్రం భారతదేశంలోని యితరరాష్ట్రాలకు, ఇతరపొరుగుదేశాలకు ప్రదర్శన కేంద్రంగా రూపొందగలదు.

ఈ కేంద్రం నిర్వహణ కళాశాలకు ఆర్థిక, వ్యవహారాలను అమరాయిషీ చేయడానికి భారత ప్రభుత్వం, బొంబాయి ప్రభుత్వం బొంబాయి కార్పొరేషనులయొక్క యిద్దరేసి ప్రతినిధులతో ఒక కమిటీని నెలకొల్పడానికి నిర్ణయం తీసుకొనబడినది.

బృహద్ భారతీయ సమాజ మందిరం

ప్రధాని నెహ్రూచే శంకుస్థాపన

బొంబాయి, ఆగస్టు 23

బృహద్ భారతీయ సమాజ మందిరానికి జనవరి 26వతేదీశనివారాన నెహ్రూ ఇక్కడ శంకుస్థాపన చేయగలరు.

ఈ బిల్డింగు రు 10 లక్షలతో నిర్మించబడుతుంది. ఇందు ఒక రీసర్చి కేంద్రగ్రంథాలయం, సమావేశ మందిరం, పెద్ద మీటింగ్‌హాలు ఉంటవి. ఈ మందిర నిర్మాణానికి బొంబాయి ప్రభుత్వం మునిసిపాలిటీ సహాయ పడుతున్నది. ఆర్థికంగా. (యు. పి. ఐ)

నేపాల్ రాజుతో సంప్రదింపులు

రాజకీయ పక్షాల ప్రతినిధుల సమాధానాలు

ఖట్మండూ, ఆగస్టు 23

నేపాల్ రాజు మహేంద్ర మరియు ఇక్కడి నాలుగు రాజకీయ పక్షాల ప్రతినిధులమధ్య నేడు కొండవరకు జరిగిన సమావేశం అసంపూర్తిగా ముగిసినది ఇంకా నిర్ణయాలు ఆగస్టు 28న జరుగుతాయని నేడు నిర్ణయించినవి.

నేటి మధ్యాహ్నం రాజభవనం మండి నెలువడిన ప్రకటనలో సంప్రదింపులు సుహృద్భావపూర్వకంగా సాగినవని పార్టీల ప్రతినిధులు స్వాతంత్ర్యంగా తమ నలహాలు రాజుముందుంచారని తెలపబడినది. అయితే రాజు అడిగినప్రశ్నలు వాటిసమాధానాలు రహస్యంగానే ఉంచబడినవి.

(యు పి. ఐ)

నేషనల్ రైఫిల్ అసోసియేషన్

అహమదాబాదు, ఆగస్టు 23

నేడు కేంద్ర రాజధాని ఢిల్లీలో నేషనల్ రైఫిల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పాలకసంఘ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో అహ్మదాబాదులో జరుగనున్న ఈసంవత్సరపు నాల్గవ నూటింగ్ పోటీకి సంబంధించిన నిబంధనలు రూపొందించబడుతవి.

(యు పి ఐ)

రేజర్ బ్లేడ పరిశ్రమ

సలహా ఇచ్చుటకు నిపుణుని రాక

బొంబాయి, ఆగస్టు 23

రేజర్ బ్లేడ్ల ఉత్పత్తిలో అమెరికన్ స్పెషలిస్టుఅగు చార్లెస్ డిలాఫ్రాయ్ ప్రస్తుతము బొంబాయిలో ఉన్నారు. వీరు యిక్కడి రేజర్ బ్లేడ్ల పరిశ్రమకు తనసలహాల ఇవ్వగలరు. రేజర్ బ్లేడ్ల ఉత్పత్తిని నాణ్యతను హెచ్చించడం అనేది నేడు భారతదేశములోని రేజర్ బ్లేడ్ల పరిశ్రమకు ఎదుర్కొంటున్న రెండు ముఖ్యసమస్యలు. (యు- పి- ఐ)

5గురి మరణం

కట్టె బ్రిడ్జి కూలివడటంవల్ల

ఢాకా, ఆగస్టు 23

స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఖుల్నాజిల్లాలోని మొరైల్ కంజ్‌లో ఒక విహారసంఘమున జరిగింది.

ఊరేగింపుకు వాలంటీరుగా మొరేల్ కంజ్ కాల్వపైగల ఒకకట్టె బ్రిడ్జిమీద చాలామందినిలబడగా అది అకస్మాత్తుగా కూలిపడి ఐదుగురు మరణించారు. పలువురు గాయపడినారు సూజా మూడు కవాలుమాత్రం దొరికినవి. (యు. పి- ఐ)

గైప్సమ్ గనులు

మద్రాస్, ఆగస్టు 23

తిరుచి జిల్లాలోని 22దదరపుమైళ్ళలో గైప్సమ్ నిలువలు గలవని ఈ ఖనిజము రసాయనిక ఎరువుల సిద్ధంచేయుటకై ఉపయోగించగలదని నిన్న అసెంబ్లీలో వ్యవసాయమంత్రి వెల్లడి చేశారు. (యు. పి. ఐ)

రాబెన్యూశాఖమంత్రి పల్లెర్ల

హనుమంతరావుగారు గుల్బర్గా జిల్లా పర్యటనలో ఉన్నారు.

యు.పి. ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

స్పీకర్ రూలింగ్

లక్నో, ఆగస్టు 23

నేడు యు-పి శాసనసభ ఇక్కడ సమావేశమైనప్పుడు మాజీ ప్రతిపక్ష నాయకుడు రాజ్‌నారాయణ ప్రభుత్వంపై అవిశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించవలసినదిగా స్పీకర్ వి జి ఖేర్ అనుమతి అంగీకరించలేదు.

స్పీకర్ తనరూలింగ్‌లో రాజ్‌నారాయణ్ తీర్మానం సరియైన స్థితిలో లేదని పేర్కొన్నారు. (యు-పి ఐ)

పెకింగ్‌తో రాయబార సంబంధాలు

జపాన్ ప్రతినిధివర్గం సంప్రదింపులు

పెకింగ్, ఆగస్టు 23

పెకింగ్‌తో రాయబారసంబంధాల ఏర్పరచుకొనుటకై జపాన్‌నుండి ఆరుగురు సభ్యుల ప్రతినిధివర్గం ఇక్కడికి వచ్చినది.

ఈ ప్రతినిధివర్గానికి పుసాకొయిరె కుహారా నాయకత్వం వహిస్తున్నారు విదేశ వ్యవహారాల చైనీస్ పీపుల్స్ ఇన్‌స్టిట్యూట్ ఈ ప్రతినిధివర్గాన్ని ఆహ్వానించినది. ఈ జపాన్ ప్రతినిధి వర్గాన్ని విమానాశ్రయంవద్ద చౌఎన్ లాయ్ ఉపాధ్యక్షుడు వుయిలన్ సెక్రటరీ జనరల్, లీపిన్‌చంగ్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఆహ్వానించారు. వీరి గౌరవార్థం ఒకవిందుగూడ జరుపబడినది. (యు.పి.ఐ)

ఇందోర్ రెండవ ప్రణాళిక

ఇందోర్, ఆగస్టు 23

శాస్త్రి ప్లానింగ్ బోర్డు రు.145కోట్ల రెండవ ప్రణాళికను ఆమోదించినది. ముఖ్యమంత్రి ప్రభుత్వవిధానాన్ని వివరిస్తూ సహకారసంస్థలకు నిర్మాణకార్యకలాపాలకు ప్రోత్సాహం ఇవ్వబడగలదని సూచించారు. (యు-పి-ఐ)

మధ్యభారత్‌లో శాంతిభద్రతలు

ఇందోర్, ఆగస్టు 23

మధ్యభారత్‌లో నడచిన ఐదున్నర మాసాలలో 165 మంది దండబడ్డారు. 136 దొంగతనాలు జరిగినవి. 43,916 రూపాయల విలువగలఆస్తి దోచబడినది. (యు-పి-ఐ)

రైఫిల్ షూటింగ్‌లో శిక్షణ

అహ్మదాబాద్, ఆగస్టు 23

రైఫిల్ క్లబ్ అర్గనైజర్‌లు ఇన్‌స్ట్రక్టర్‌లకై ఒకశిక్షణక్లాసును నిర్వహించు టకు నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రు. 15500 భారత విద్యా మంత్రాంకం మంజూరుచేసింది (యు పి-ఐ)

హైద్రాబాద్ రాజ్య హిందీప్రచారసభ

హైద్రాబాద్, ఆగస్టు 23

హైద్రాబాద్ రాజ్య హిందీప్రచార సభ పరీక్షలు ఈ నెల 20, 21 తేదీలలో సిటీ కళాశాల మహిళా కళాశాలలో జరిగినవి. 13 వందల అభ్యర్థులు ఇందు పాల్గొన్నారు. హిందీ ప్రచారసభ అధ్యక్షులు వినాయకరావు డి పి-ఐ- పి-డి- మంజూర్ డిప్యూటి డైరెక్టర్ ఎ-ఎ- మూసిక్ ఈ కేంద్రాల తనిఖీని తమ సంతృప్తిని ప్రకటించారు. [ఎ ఎస్-ఎస్-]

మోటారు వన్ను చెల్లింపు

ఆలస్యమైతే జరిమానా

హయిద్రాబాద్, ఆగస్టు 23

హయిద్రాబాద్ మోటార్ వెహికిల్ నియమావళి 1955 జూలై 28వ తేదీ నాటి హయిద్రాబాద్ ప్రభుత్వ జరీదాలో సమగ్రంగా ప్రచురించబడింది. ఇది హయిద్రాబాద్ రాష్ట్రానికంతా వర్తింపుచేయబడినది. ఇది 19 రోజులైనుంచి అమలులోకి తేబడినది.

మోటార్ వన్ను చెల్లించకపోతే జరిమానా విధించబడుతుందని ఈనియమావళి యొక్క 23 వ సెక్షన్‌లో పేర్కొనబడింది.

యాజమాన్యపు మార్పిడి

నిబంధనావళి

హైద్రాబాద్, ఆగస్టు 23

1950 సంవత్సరపు హయిద్రాబాద్ కౌలుదారీ వ్యవసాయభూముల చట్టం క్రింద హయిద్రాబాద్ ప్రభుత్వం 1955 సంవత్సరపు హయిద్రాబాద్‌లో యాజమాన్యపు మార్పిడికి చెందిన నిబంధనలను ప్రకటించింది. ఈ ప్రకటన అధికారపత్రంలో ప్రచురించబడిన తేదీనుంచి ఈ నిబంధనలు అమలులోనికి రాగలవు.

సి.ఐ.బి. కిరాయాదారుల సంఘం

హయిద్రాబాద్, ఆగస్టు 23

సైఫాబాద్ సి ఐ బి- క్లాసుల కిరాయాదార్లసంస్థ ఎన్నికలు ఈనెల 21వ జరిగి నరసింహులు చైర్‌మెన్‌గా ఎన్నికయినారు మిగతావారుగులాం ఖాదర్ అలీఖాన్ (ఉపాధ్యక్షులు), నారాయణస్వామి కార్యదర్శి, మహబూబ్‌దీన్, మహదేవప్ప (సహాయ కార్యదర్శులు), కె వీరప్ప (కోశాధికారి) [ఎ ఎస్ ఎస్]

సనత్‌నగర్ పోస్టాఫీసు

హైద్రాబాద్, ఆగస్టు 23

1955 సెప్టెంబర్ మొదటితేదీనుండి సనత్‌నగర్ పోస్టు ఆఫీస్‌నో డెలివరీ సబ్ ఆఫీస్‌గా మార్చబడలదు. ఈ పోస్టాఫీస్ క్రిందగల ప్రాంతాలు పేరంటపు పోస్టాఫీసు (హైద్రాబాద్ 16, క్రిందికి ఈ తేదీనుండి రాగలవు అప్పటినుండి ఇప్పటివరకు రోజుకు రెండు డెలివరీలు కాక మూడు డెలివరీలు ఈ ప్రాంతంవారికి తిండగలవు సనత్ పోస్టాఫీసు సబ్ డెలివరీ ఆఫీస్‌గా మార్చబడంతో సనత్‌నగర్ పోస్టల్ డెలివరీ జిల్లా 16 కాగలదు. (ఎ-ఎస్-ఎస్)

నవాబ్ అలీయావర్ జంగ్

హయిద్రాబాద్, ఆగస్టు 23

ఈజిప్టులోని భారత రాయబారి నవాబ్ అలీయావర్ జంగ్ వారు అలీయావర్ జంగ్ భారత సాంఘిక సేవా సంస్థ గౌరవకార్యదర్శి శ్రీమతి వహాబుద్దీన్ అహమద్ నిన్న ఇక్కడి సంక్షేమసంస్థలు రెడ్‌క్రాస్‌సొసైటీ, అనీసుల్ ఉర్దూ, అంజుమన్, ఖాదిముల్ ముస్లిమీన్ కాలేజు మరియు స్త్రీల వర్క్‌షాపు మున్నగు వాటిని సందర్శించారు. ఈ సంస్థలో జరుగుతున్న పనిని ప్రశంసించారు. (ఎ-ఎస్-ఎస్)

ఆర్. టి. డి బస్సుడీకొనుట

కుంచిర్యాల, ఆగస్టు 23

ది- 18 8-55వ తేదీ ఆర్. టి. డి. బస్సుటక్కరవడం వల్ల ఒక బీద కూలి జనవ్యక్తికి గాయాలు తగిలాయి.

సంగీత సాహిత్యాల మేళవింపు

'అజంతా సుందరి' ఆవిష్కరణోత్సవసభ

సికింద్రాబాద్, ఆగస్టు 23

తెలంగాణా యువకవి శ్రీ సి. నారాయణరెడ్డిగారిచే రచింపబడినగేయ నాటికల సంపుటి 'అజంతా సుందరి' ఆవిష్కరణోత్సవం ఆదివారంసాయంత్రం బూస్టు మహదేవ్ హాలులో అనుశ్రీ క్రాంతిపూల ఆధ్వర్యాన జరిగింది. మాన్ కమ్యూనికేషన్స్ ప్రత్యేకాధికారి శ్రీ కపిల కాశీపతిగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కాశీపతిగారు తెలుగు కవితా రచనలో సాహిత్యానికి సంగీతానికల సమాన ప్రాధాన్యంవల్ల విరచిత ప్రత్యేకతను గూర్చి ప్రస్తావిస్తూ నారాయణరెడ్డిగారు చక్కగా కావ్యగానం చేయగలరు కనుకనే ఇంపైనపదాలతో రమణీయమైన గేయ నాటికలు వ్రాసి కృతకృత్యులైనారని అన్నారు

డా॥ పుట్టపర్తి శ్రీనివాసాచార్యగారు గ్రంథావిష్కరణం చేస్తూ భారతదేశంలోని అమూల్యమైన శిల్పకళా సంపదలో అజంతా ప్రపంచ ప్రసిద్ధమైన నిక్షేపమని తీసికూర్చి ఇంగ్లాండు మున్నగు పాశ్చాత్య దేశాలలో పెద్ద పెద్ద పెలుగుల బృహద్గ్రంథాలు వెలువడినాయనీ అజంతా అమరావతి వంటి శిల్పకళా సంపదలను మొదటగా దేశీయులకు తెలియజెప్పవలసిన అవసరం కలదని తెలిపారు.

శ్రీ దాశరథిగారు తెలుగులో శ్రీ శివశంకరస్వాములవారు వ్రాసిపెట్టిన గీతికా సల్లాపకథువుపద్ధతి నారాయణరెడ్డిగారి గేయనాటికలలో ఆంధ్రదేశంలో సుస్థాపితమైపోయినదన్నారు

ఈ సంపుటిలోనున్న అజంతా సుందరి, సుగాత్రి, ఋతుపుష్పనాటికల విశేషాలను ఆయన వివరించారు.

శ్రీ కళ్యాణంతుల లక్ష్మణశాస్త్రిగారు సభికుల కోలంతో పాటవదాలకు కొత్త స్వరూపం విప్పారదిన నారాయణరెడ్డిగారిని ఆశీర్వదిస్తూ పద్యాలు పఠించారు.

తరవాత అరణ్యశ్రీ గ్రంథకులు తిరుపతి శ్రీయుతులు బలరామాచార్యులు, రాతుమూర్తిగారలు నారాయణరెడ్డిగారికి పుష్పమాలలువేసి సూతిన వస్త్రములతో సన్మానించారు నారాయణరెడ్డిగారు 'అజంతా సుందరి' గేయనాటికను పఠించి వినిపించారు.

శ్రీ పోడూరి జగన్నాథరావుగారు కృతజ్ఞతాభివందనాలర్పించారు.

తరవాత మాన్ కమ్యూనికేషన్ పబ్లిక్‌వారు అజంతా సమాల చలనచిత్రాన్ని చూపారు. గ్రూప్ ఫొటో, తేనీటి విందుతో సభముగిసింది.

ఎన్. కుమారయ్య గారికి విందు

సిటీ సివిల్ కోర్టు న్యాయవాదుల సంఘం చే

హైద్రాబాద్, ఆగస్టు 23

ఇప్పటివరకు చీఫ్ జడ్జిగా ఉన్న ఎన్. కుమారయ్యగారికి సిటీసివిల్‌కోర్టు యొక్క బార్ అసోసియేషన్ నిన్న విందు ఇచ్చినది. వీరు హైకోర్టు జడ్జిగా నియమించబడిన సందర్భంగా పాత కుర్రు ఎగురుదురు.

వీరికి విశ్రాంతి చేయబడినందుకు జస్టిస్ పి జె రెడ్డి, జస్టిస్ మహమ్మద్ ప్రసాద్, జస్టిస్ శ్రీనివాసాచారి, జస్టిస్ ఖుదర్ హుసేన్, విద్యాస్థానిక స్వపరిపాలనాశాఖ మంత్రి గోపాల్‌రావు ఎక్బోటే రెవెన్యూశాఖ మంత్రి కె వి రంగారెడ్డి గారు, న్యాయవాదసంఘసభ్యులు పాల్గొన్నారు.

[ఎ-ఎస్-ఎస్]

'శారద' అశాల మృతి

విజయవాడ, ఆగస్టు 23

సుప్రసిద్ధ రచయిత్రి 'శారద' (పసుపులేటి రాజన్)గారి అకాలమరణానికి సాధ సంతాపాన్ని తెలియచేస్తూ ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి శ్రీ తుమ్మల వెంకటరత్నయ్య గారొక ప్రకటన చేస్తున్నారు శారద గారు ఇటీవల విజయవాడలో జరిగిన అభ్యుదయ రచయితల మహాసభలో ఉత్సాహంగా పాల్గొని, రచయితల ఆర్థిక పరిస్థితులపై ఒక తీర్మానాన్ని తయారు చేశారు మరికొన్ని వివరాలను సేకరించి జరుగనున్న కార్యవర్గ సమావేశంలో ఆ తీర్మానాన్ని అంగీకరించి తగు ఆందోళన చేయాలని మహాసభలో నిర్ణయం జరిగింది.

జస్టిస్ కుమారయ్య తెలుగు భాషకు కీర్తిగొని, తెలుగు వారిలో ఒకరై తెలుగు సారస్వతంలో ఒక ముఖ్యరచయితగా స్థానం సంపాదించుకొన్న గౌరవం 'శారద' గారికే దక్కింది అని ఆయన తన సంతాప ప్రకటనలో పేర్కొన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ

ఆర్ట్సు, కామర్సు కళాశాల తెలుగు విద్యార్థి సంఘ ప్రారంభోత్సవము ది. 25-8-55వ తేదీ మధ్యాహ్నం 1-30 గం. 1-50 లకు హుడా విశ్వవిద్యాలయ తెలుగుశాఖాధ్యక్షులు శ్రీనిడదవోలు వెంకటరావుగారి ఆధ్వర్యమున జరుగును.

న్యూయార్క్ వత్తి

న్యూయార్క్ ఆగస్టు 23	
ప్రారంభం	33.91
ముగింపు	33 78



ఉషా

కుట్టుమిషనులు

నూతనమైనవి

కుటుంబ టైలర్ అండ్ ఇండస్ట్రియల్ మోడల్స్ స్టాకునుండి దొరుకును.

దేశమున మంచివని పొగడబడినవి.

చాలకాలము మన్నును మరియు తక్కువ ధర

హయిద్రాబాదు రాష్ట్రమునకు సోల్ ఏజంట్లు

నథూలాల్ జె

కింగ్స్‌వే, సికింద్రాబాదు ఫోన్: 7415. | గన్‌ఫౌండ్రి, హైద్రాబాదు. ఫోన్. 5118.

(A A) జిల్లాలోని ముఖ్యపట్టణములో ఏజంట్లు గలరు.

26-8-1955 శుక్రవారము మహోజ్వలమైన విడుదల.

అద్భుత ఘట్టములు మరియు గొప్ప భావములతో నిండిన మహోజ్వలచిత్రము తెరపైకి లేబడుచున్నది.

సాధనా వారి "సంతానం" (తెలుగు)

తారలు. సావిత్రి, నాగేశ్వరరావు, అమర్‌నాథ్, శ్రీరంజని, యస్. వి. రంగారావు, చలం, రమణారెడ్డి, రేలంగి.

దర్శకత్వం, సి. వి. రంగనాథ్. సూపర్ విషన్. ప్రసాద్.

సాగర్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు. రాజరాజేశ్వరి వరంగల్.

ఆలిండియా ఫిలిం కార్పొరేషన్ లిమిటెడ్.

Edited, Printed and Published by N. Narothamm Reddy, M.A., at the Golconda Press for Golconda Publications Ltd., Hyderabad.